APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 18-02-2025 | సంపుటి : 15 | సంచిక : 210 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ 2లో



కేసీఅర్ అంటే యునానిమస్ 2లో



# కారణజన్ముడు కేసీఆర్ !

- కొడుకుగా పుట్టడం నా అదృష్టం
- మాజీమంత్రి కేటీఆర్ ఉద్వేగభరితం
- తెలంగాణ భవన్‌లో కేసీఆర్ బర్త్‌డే వేడుకలు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ



ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మన-వైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పా-రు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు**

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల

మిగతా 2వ పేజీలో...

# తెలంగాణకు బీసీ సీఎం



## ప్రస్తుతం రేవంత్ పరిస్థితి ప్రశ్నార్థకం

- అసలు కాంగ్రెస్ అధిష్టానంలో ఏం జరుగుతోందన్న చర్చ
- స్వయంగా కాంగ్రెస్ నాయకులే బీసీ సీఎం నినాదాన్నిఎత్తుకోవటం
- రేవంత్ తాజావ్యాఖ్యలు, ఢిల్లీ పర్యటనల్తో అందరిలో అనుమానం
- కొందరు ఉన్నతాధికారులు వేరే నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారా
- కలక్టర్లకు ఉన్నతాధికారులకు రేవంత్ వార్నింగ్ అందులో భాగమేనా
- ఇది పసిగట్టిన రేవంత్ తనపదవి ఊడకుండా ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు
- రేవంత్ కు పదవీగండం తప్పదన్న ప్రతిపక్షాల అనుమానాలకు బలం

**బ్యూరో చీఫ్, నీలగిరివార్త :**
రేవంత్ తాజా వ్యాఖ్యలు,ఢిల్లీ పర్యటనలతోఅందర్లో అనుమానం? కొందరు ఉన్నతాధికారులు వేరే నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారా? తెలంగాణ కాంగ్రెస్ అధిష్టానంలో అసలేం జరుగుతోంది? ప్రస్థుత రాష్ట్ర పీసీసీచీఫ్ సైతం బీసీ సీఎం నినాదం ఎత్తుకోవడం వెనక అంతరార్థం ఏమిటి? రేవంత్ రెడ్డికి పదవీ గండం ఉందా? తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదేపదే డిల్లీకి వెళుతున్నారు. కానీ కాంగ్రెస్ అదిష్టానంలోఏం



మాట్లాడుతున్నరో? బయటపెట్టడం లేదు. మంత్రివర్గ విస్తరణనామినేటెడ్ పదవులభర్తీ స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించడానికే అంటున్నా కేవలం అందుకోసమే కాదంటూ రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ప్రతిపక్షాలమాటలు,కాంగ్రెస్ నేతల తీరు, పార్టీలో జరుగుతున్న వ్యవహారాలు చూస్తుంటే ఏదో? జరుగుతోందని అర్థమవుతోంది. ప్రస-్తుతం కాంగ్రెస్ లో పరిస్థితి చూస్తుంటే ప్రతిపక్షాలు అనుమానిస్తున్నట్లే రేవంత్ రెడ్డి సీఎం పదవికి గండం ఉందా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. రాష్ట్రంలోని బీసీలను కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలనే ప్లాన్ బెడిసికొట్టిన నేపథ్యంలో సీఎంరేవంత్ కు తలనొప్పితెచ్చిపెట్టినట్లుకన్పిస్తోంది సొంత పార్టీనాయకులే బీసీ కులగణనను వ్యతిరేకించడం, బీసీకులాలుఈ కులగణననివేదికను తప్పుబట్టడంతో రేవంత్ ఇరకాటం లో పడ్డారు. ఇదే అదునుగా కాంగ్రెస్ సీనియర్లు రేవంత్ కు వ్యతిరేకంగా అదిష్టానం వద్ద పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.

**స్వయంగా కాంగ్రెస్ నాయకులే బీసీ సీఎం నినాదాన్ని ఎత్తుకోవటం?**

తాజాగా కాంగ్రెస్ లో చోటు చేసుకుంటున్న పరిణామాలే కాదు స్వయంగా కాంగ్రెస్ నాయకులే బీసీ ముఖ్యమంత్రి నినాదాన్ని ఎత్తుకున్నారు. ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నుండి ఇప్పుడు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వరకు ఒక్కటే మాట.తెలంగాణకు బీసీ సీఎం తప్పకుండా వస్తాడని! ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు వింటుంటే రేవంత్ రెడ్డి పూర్తికాలం సీఎంగా ఉంటారా?మధ్యలోనే తప్పిస్తారా? అనే అనుమానాలు రాజకీయ వర్గాల్లోనే కాదు ప్రజల్లోనూ మొదలయిన నేపథ్యం.

**రేవంత్ తాజా వ్యాఖ్యలు,డిల్లీ పర్యటనలతో అందర్లో అనుమానం?**

బీజేపీతో పాటు ప్రాంతీయ పార్టీలలో కేవలం కొందరు నాయకుల చుట్టే రాజకీయాలు నడు-స్తాయి. కానీ కాంగ్రెస్ లో అలాకాదు ప్రతి నాయకుడికి స్వేచ్ఛ ఉంటుంది. అందుకే కనీసం ఎమ్మెల్యేగా గెలవనివారు కూడా ముఖ్యమంత్రి, మంత్రుల గురించి మాట్లాడుతున్న పరిస్థితి.కాబట్టి

మిగతా 2వ పేజీలో...



# కోమటిరెడ్డికి బంపర్ ఆఫర్!

- కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్!
- స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే మంత్రివర్గవిస్తరణ.అధిష్టాననిర్ణయం
- విస్తరణ ఇప్పట్లో జరిగేట్లు లేని పరిస్థితి, పార్టీచీఫ్ విప్ పదవి ఇచ్చే ఆఫర్
- ఎంపీ ఎన్నికల తర్వాత సైలెంట్‌గా ఉన్న రాజగోపాల్ మళ్లీ నోటికి పని
- చీఫ్ విప్ పోస్టు స్వీకరిస్తారా? లేదా? అన్న విషయం చర్చనీయాంశం

తెలంగాణలో కేబినెట్ విస్తరణపై సస్పెన్స్ నడుస్తోంది. మొన్నటివరకు మంత్రివర్గ విస్తరణపై అనేక ఊహగానాలు వినిపించాయి. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనతో ఈనెలలోనే కేబినెట్ విస్త-రణ ఉండొచ్చని మరో సారి ప్రచారం ఊపందుకొంది. 2లో

# ప్రజలే ఫస్ట్.. ప్రభుత్వం విధానం

- ప్రతి ప్రభుత్వ పథకం, కార్యక్రమంపై ప్రజల్లో సంతృప్తి
- పాలసీలో తప్పులు ఉంటే సరిదిద్దండి
- అమలులో అలసత్వం ఉంటే బాధ్యులపై చర్యలు
- అన్ని వ్యవస్థలు సమగ్రంగా పనిచేయాలి
- పథకాల అమలుపై జిల్లాల వారీగా కూడా రేటింగ్
- ప్రజలు, లబ్దిదారుల నుంచి నిరంతరం అభిప్రాయ సేకరణ
- వారానికి నాలుగు శాఖలపై సమీక్ష
- అధికారులకు స్పష్టం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి - నీలగిరివార్త :**
ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ప్రభుత్వం పనిచేస్తుందని....దీనికి అనుగుణంగా అన్ని శాఖల్లో, అన్ని స్థాయిలో అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ కార్యక్రమం అమల్లో ప్రజల నుంచి సంతృప్తి వ్యక్తం అవ్వాలని సిఎం అన్నారు. ఏదైనా పాలసీలోనో, అమలులోనో లోపాలు, తప్పులు ఉంటే సరిదిద్దాలని...అయితే వాటి అమలులో అలసత్వం, నిర్లక్ష్యం, అవినీతి ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులకు సూచించారు. ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనితీరు బాగుంటేనే అన్ని కార్యక్రమాల్లో ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తుందని...అప్పుడే ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని సిఎం అన్నారు. మెక్కుబడి పనితీరుతో మార్పు రాదుఅనేక కష్టాలు, సవాళ్లను అధిగమించి సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ది పనులు చేస్తున్నామని...వీటి ఫలితాలు రావాలంటే వాటి అమలు అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని సిఎం అన్నారు. మొక్కుబడి పనితీరుతో మార్పు రాదని...గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి పాలనలో స్పష్టమైన వ్యత్యాసం కనిపించేలా...మార్పు వచ్చింది అనే అభిప్రాయం వ్యక్తం అయ్యేలా అన్ని వ్యవస్థలు పనిచేయాలని సిఎం సూచించారు. అధికారులు చిత్తశుద్దితో పనిచేయాలని....సాధ్యమైనంత ఎక్కువ టెక్నాలజీ వాడాలని సిఎం సూచించారు. శాఖల పనితీరుపై నిరంతరంగా సర్వేల ద్వారా నివేదికలు తెప్పిస్తామని సిఎం అన్నారు. ప్రజలిచ్చే రేటింగ్ పై వారానికి నాలుగు విభాగాలపై సమీక్ష చేస్తున్న సిఎం....ఈ రోజు దీపం పథకం, రేషన్ బియ్యం పంపిణీ, ఆర్టీసి సర్వీసులు, చెత్త నుంచి కంపోస్ట్ తయారీ వంటి కార్యక్రమాలపై ప్రజా స్పందనపై సమీక్ష నిర్వహించారు. ఈ విభాగాల్లో లబ్దిదారులు, ప్రజల నుంచి ఐవిఆర్ఎస్ ద్వారా, క్యూర్ కోడ్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా రివ్యూ చేశారు. ప్రతి ప్రభుత్వ శాఖలో పనితీరుపై పర్సెప్షన్ ట్రాకింగ్ చేస్తున్నామని... ప్రజల నుంచి నేరుగా వస్తున్న ఈ ఫీడ్ బ్యాక్ ను ప్రాతిపదికగా తీసుకుని పనితీరు మెరుగుపరుచుకోవాలని సిఎం అన్నారు. దీపం పథకందీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ విషయంలో లబ్దిదారుల నుంచి అక్కడక్కడా ఫిర్యాదులు రావడంపై సిఎం అధికారులను వివరణ కోరారు. ప్రభుత్వం ఉచితంగా సిలిండర్లు ఇస్తుంటే...వాటిని డెలివరీ చేసే సమయంలో డబ్బులు అడుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై యాక్షన్ తీసుకోవాలని సిఎం సూచించారు. సిలిండర్ల డెలివరీలో ఫిర్యాదులు వస్తే...ఆ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎక్కువ ఫిర్యాదులు వస-్తున్న గ్యాస్ ఏజెన్సీలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో డబ్బు అకౌంట్ లో జమ అయ్యిందా లేదా అనే విషయంలో ప్రజల నుంచి సమాచారం సేకరించగా... 48 గంటల్లో డబ్బు జమ అవ్వడం లేదు అని కొంత మంది ఫిర్యాదు చేశారు. దీనికి కారణాలు విశ్లేషించి... సాంకేతికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిఎం ఆదేశించారు.ఆర్టీసీ సర్వీసులుఆర్టీసీ సర్వీసులకు

మిగతా 2వ పేజీలో...



# ఇసుక దందాపై కఠిన చర్యలు

- అక్రమార్కులపై చర్యలకు ఆదేశం
- వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు
- ఇసుక అక్రమాలపై సిఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్- నీలగిరివార్త :**
ఇసుక అక్రమ రవాణాపై కొరడా ఝుళిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అక్రమార్కులను వదిలేది లేదని హెచ్చరించారు. అక్రమదందాకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశంచారు. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, ఈ సమస్యపై సమగ్రంగా చర్చించారు. అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అణచివేయాలని సంబంధిత శాఖల అధికారులను సీఎం ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక సరఫరా అందించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకు తగినంత ఇసుక కావాలంటే ముందుగా అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని సీఎం సూచించారు. ఇదిలా ఉండిగా ఇందిరమ్మ పథకం కింద లబ్దిదారులకు రూ. 5 లక్షలు అందించనున్నారు. వాళ్ల ఖర్చును తగ్గించేందుకు ఇసుకను ఉచితంగా అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఇందిరమ్మ

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెల్పిన దాసోజు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సారు నిండునూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతోవిలసిల్లాలని బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ దాసోజు శ్రవణ్ ఒక పత్రికాప్రకటనలో కోరారు. ఆయనే బీఆర్ఎస్ పార్టీ కి దశా దిశ నిర్దేశించగల ఏకైక నాయకుడని ఆయన ఆధ్వర్యంలోనే పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన పార్టీప్రచారానికిరావటాన్ని తెలంగాణ ప్రజలు స్వాగతిస్తున్నారని దాసోజు తమ ప్రకటనలో తెలియ జేశారు.

# కోమటిరెడ్డి కి బంపర్ ఆఫర్!



**బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త**
తెలంగాణలో కేబినెట్ విస్తరణపై సస్పెన్స్ నడుస్తోంది. మొన్నటివరకు మంత్రివర్గ విస్తరణపై అనేక ఊహాగానాలు వినిపించాయి. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనతో ఈనెలలోనే కేబినెట్ విస్తరణ ఉండొచ్చని మరో సారి ప్రచారం ఊపందుకొంది. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాతే మంత్రివ-ర్గవిస్తరణ ఉంటుందని అధిష్టానం ప్రకటించటంతో మంత్రి పదవుల్నిఆశిస్తున్న ఆశావహుల ఆశలపై నీళ్లు చల్లినట్లు అవటంతో అయోమయ పరిస్థితి నెలకొంది. కానీ ఇదే సమ-యంలో పార్టీ పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పార్టీ పదవుల కోసం నేతలు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలోనే మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా కాంగ్రెస్ పార్టీ ఓ ఆఫర్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

**పార్టీ చీఫ్ విప్ పదవి ఇచ్చే ఆఫర్?**
ఇప్పట్లో కేబినెట్ విస్తరణ ఎలాగూ జరిగేట్లు కన్పించడం లేదు. మంత్రి పదవుల భర్తీకి మరో మూడు, నాలుగు నెలలు సమయం పట్టే చాన్స్ ఉంది. కాబట్టి పార్టీ చీఫ్ విప్ పదవి తీసుకోవాలని ఆఫర్ చేసినట్టు సమాచారం. ప్రస్తుతం తెలంగాణలో మూడు విప్ పదవులు భర్తీ చేసినా చీఫ్ విప్ పదవిని మాత్రం ఎవ్వరికి కేటాయించలేదు. ఆ పోస్టును రాజగోపాల్ రెడ్డి కోసమే భర్తీ చేయలేదని అంటున్నారు. అందుకే రాజ్‌గోపాల్‌కు ఈ ఆఫర్ ప్రకటించినట్టు తెలిసింది. ఇప్పటికే నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నారు. వాళ్లు ఇద్దరూ కూడా ఒకే సామాజికవర్గానికి వర్గానికి నేతలు ఉండటంతో భవిష్యత్తులో పోస్టు ఇచ్చినా మరో నేతకు మంత్రి పదవి ఇస్తారని సమాచారం. అందుకే రాజ్‌గోపాల్‌కు కేబినెట్ ర్యాంకు పోస్టులను ఆఫర్ చేసినట్టు సమాచారం. కానీ చీఫ్ విప్ పదవిని స్వీకరించేందుకు రాజగోపాల్ రెడ్డి సిద్ధంగా లేరని తెలుస్తోంది. అంతే కాదు ఈ పోస్టు ఆఫర్ చేసిన నేతలపై రాజ్‌గోపాల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్టు సమాచారం. గతంలో పార్టీ మారే సమయంలో తనకు ఇచ్చిన హామీనిగతంలో పార్టీ మారే సమయంలో తనకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని పార్టీ పెద్దలను కోరారట.

**ఎంపీ ఎన్నికల తర్వాత సైలెంట్**
వాస్తవానికి గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ హైకమాండ్ అధికారంలోకి రాగానే మంత్రిని చేస్తామని హామీ ఇచ్చిందట. కానీ ఇచ్చిన హామీ ఏడాదైనా నెరవేరకపోవడంతో తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారట. అందుకే ఎంపీ ఎన్నికల తర్వాత చాలా రోజులు సైలెంట్ గా ఉన్న రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మళ్లీ తన నోటికి పని చెబుతున్నారట. ఇటీవల రేవంత్ సర్కార్ తెలంగాణ వ్యాప్తంగా నాలుగు సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి తనదైన స్టైల్ లో స్పందించారు. నేను గనుక బీజేపీలో ఉండి ఉంటే ఈ రోజు రేవంత్ రెడ్డి సీఎం అయ్యేవాడు కదా!అంటూ సంచలన కామెంట్స్ చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ లో పెద్ద ఎత్తున చర్చ జరిగినట్టు సమాచారం. అందుకే ఆయనకు పార్టీ చీఫ్ విప్ పదవిని ఆఫర్ చేసినట్టు గాంధీభవన్ వర్గాలు అంటున్నాయి.

**చీఫ్ విప్ పోస్టు స్వీకరిస్తారా?లేదా?**
మొత్తంగా పార్టీ చీఫ్ విప్ పోస్టు స్వీకరించేందుకు రాజగోపాల్ రెడ్డి సిద్ధంగా లేరని తెలుస్తోంది. కానీ మంత్రి పదవి కోసం మరో మూడు, నాలుగు నెలలు వేచిచూస్తారా? లేక అంతలోపే ఇంకా ఏదైనా నిర్ణయం తీసుకుంటారా?అనేది ఆసక్తికరంగా మారింది. మొత్తంమీద రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తారు?అనేది మాత్రం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిందని రాజకీయపరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్

- **చంద్రబాబు సహా మహారాష్ట్ర, గోవా సిఎంల హాజరు**
- **మూడు రోజులపాటు జరిగనున్న కార్యక్రమం**

**తిరుపతి- నీలగిరివార్త :**
ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వె-న్షన్ అండ్ ఎక్స్‌పో కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. మూడు రాష్ట్రాల సీఎంలు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ నాయక్, తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ హార్దిక అభినందనలు తెలుపుతూ రాసిన లేఖను నిర్వాహకులు చదివి వినిపించారు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్‌పో ప్రారంభోత్సవంలో ఏపీ సీఎం చంద్రబాబు, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్, గోవా సీఎం ప్రమోద్ సావంత్ పాల్గొన్నారు. ఈ ఎక్స్‌పోలో భాగంగా నిపుణుల మధ్య ఆలయాలపై చర్చలు, వర్క్‌షాపులు జరగనున్నాయి. టెంపుల్ కనెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో అంత్యోదయ ప్రతిష్టాన్ సహకారంతో తిరుపతిలోని ఆశ కన్వెన్షన్ సెంటర్‌లో అంతర్జాతీయ దేవాలయాల సమావేశ ఎక్స్‌పో కొనసాగనుంది. దేవాలయాల నిర్వహణలో ఉత్తమ పద్ధతులను తెలియజేసే ఈ ప్రత్యేక జ్ఞాన పంచన కార్యక్రమంలో నిపుణుల నేతృత్వంలో చర్చలు, ప్రదర్శనలు, వర్క్‌షాపులు, మాస్టర్‌క్లాసులు- టెంపుల్ టాక్స్ జరుగనున్నాయి.

# కేసీఅర్ అంటే యునానిమస్

- **ఇది చాలదా? ఆయన రాజకీయ చరిత్రకు**
- **కేసీఅర్‌కి ఏపీ రాజకీయ నాయకత్వం కూడా అంతా యునానిమస్‌గా గ్రీట్!**
- **ఆయన పద్నాలుగేళ్ళ పాటు చేసిన పోరాటానికి ఫలితంగా రాష్ట్రసాధన**
- **ఉమ్మడి ఏపీని విడదీసినా ఏపీలో ఆయనకు మంచి ఫాలోయింగ్!**
- **రాజకీయంగా ఎంతలా విభేదించినా ఆయనతో స్నేహానుబంధం**
- **పుట్టినరోజున ఏపీలోని కూటమి పార్టీలతోపాటు వైఎస్సార్ పార్టీ గ్రీటింగ్స్**
- **చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జగన్ కూడా జన్మదిన శుభాకాంక్షలు**
- **ఆయన నిండునూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ గ్రీటింగ్స్**
- **ఇలా ఆయన రాజకీయ జీవితం పరిపూర్ణంగానే సాగిన నేపథ్యం**
- **75 ఏళ్ళవయసులో చంద్రబాబు మాదిరిగానే సీఎంకావటం ఖాయం!**



**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :**
కే చంద్రశేఖరరావు షార్ట్ కట్ లో కేసీఆర్ దశాబ్దాలుగా తెలుగు నాట రాజకీయ తెర పైన తన ప్రత్యేకతను నిరూపించుకుంటూనే ఉన్నారు. ఆయన 1981 లోనే రాజకీయ అరంగేట్రం చేశారు. ఆ తరువాత 1982లో తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టడంలో అందులో చేరి 1983లో టికెట్ సాధించి సిద్దిపేట నుంచి తొలిసారి ఎమ్మెల్యే గా పోటీ చేశారు. ఆనాటికి ఆయన వయసు 29 ఏళ్ళు.అయితే ఆ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలు అయ్యారు. అయితే 1985లో మొదటిసారి గెలిచి అసెంబ్లీకి వెళ్ళారు. అలా 1989, 1994, 1999లలో ఏకంగా నాలుగు సార్లు ఇరవై ఏళ్ళపాటు సిద్ధిపేటను ఏలారు. చంద్రబాబు సీఎం గా ఉండగా రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు. 1999లో ఆయనకు మంత్రి పదవి దక్కలేదు ఉప సభాపతి హోదా లభించింది. అది కాస్తా అసంతృప్తిగా మారి 2000లో ఆయన పార్టీ నుంచి బయటకు వచ్చారు. 2021లో టీఆర్ఎస్ అన్న పార్టీని పెట్టారు.

**ఆయన పద్నాలుగేళ్ళ పాటు చేసిన పోరాటానికి ఫలితంగా రాష్ట్రసాధన**
ఇక అక్కడ నుంచి కేసీఅర్ లో ఉద్యమకారుడు బయటకు వచ్చారు. ఆయన పద్నాలుగేళ్ళ పాటు చేసిన పోరాటానికి ఫలితంగా తెలంగాణా రాష్ట్రం వచ్చింది. రెండు సార్లు కేసీఅర్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తెలంగాణాను కొట్లాడి తీసుకుని వచ్చిన నేతగా ప్రసిద్ధం అయ్యారు.ఇక 2004 నుంచి 2014 మధ్యలో కేసీఆర్ కేంద్రంలోమంత్రిగా కొన్నాళ్ళు పనిచేశారు. ఇలా ఆయన రాజకీయ జీవితం పరిపూర్ణంగానే సాగింది. ఇక కేసీఆర్ తాజా పుట్టిన రోజుతో 71 ఏళ్ళు నిండి 72వ ఏట అడుగు పెడుతున్నారు. మరో మూడేళ్ళలో తెలంగాణాకు ఎన్నికలు ఉన్నాయి. మరోసారి బీఆర్ఎస్ గెలిస్తే కేసీఆర్

**75 ఏళ్ళవయసులో చంద్రబాబు మాదిరిగానే సీఎం కావటం ఖాయం!**
75 ఏళ్ళ వయసులో అచ్చం చంద్రబాబు మాదిరిగానేమూడోసారి సీఎం అవుతారన్న వ్యాఖ్యలు విన్పిస్తున్ననేపథ్యంఉందంటున్నారు.

ఇదిలాఉంటేకేసీఅర్ ని రాజకీయంగా ఎంతలా విభేదించినా ఆయనతో స్నేహాన్ని అనుబంధాన్ని అంతా కోరుకుంటారు. ఆయనకు అందరూ ఇష్టులే ఉన్నారు.ఇక ఉమ్మడి ఏపీని విడదీసి తెలంగాణాను సాధించినా ఏపీలో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉంది. కేసీఅర్ కిఏపీరాజకీయనాయకత్వం కూడా అంతా యునానిమస్ గా గ్రీట్ చేస్తారు. ఆయన పుట్టిన రోజున ఏపీలోని కూటమి పార్టీల పెద్దలతో పాటు వైఎస్సార్ నుంచి కూడా గ్రీటింగ్స్ రావడంవిశేషం. సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ కేసీఅర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన నిండునూరేళ్ళు ఆరోగ్యంగాఉండాలని కోరుకున్నారు. వైసీపీ అధినేత జగన్ కూడా కేసీఅర్ కి గ్రీట్ చేస్తూశుభాకాంక్షలుతెలిపారు తెలియచేశారు. దీనిని చూసిన వారు అంతా ఏపీలో యునానిమస్ గా కేసీఅర్ కి గ్రీటింగ్స్ దక్కాయని అంటున్నారు. కేసీఆర్ విషయంలో అంతా ఏకాభిప్రాయం తోనే ఉన్నారని అంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు కేసీఆర్ సహచరుడు.ఆయన మంత్రివర్గంలో పనిచేసినవారు.టీడీపీలో18 ఏళ్ళకు పైగాఉన్నారు.అలాగే పవన్ కళ్యాణ్ కి కేసీఅర్ ఉద్యమ శైలి, ఆయన ఉక్కు సంకల్పం అన్నా గౌరవం అని చెబుతారు. జగన్ విషయానికి వస్తే ఆయనకు కేసీఅర్ స్నేహితుడుగా శ్రేయోభిలాషిగాఉంటారని అంటారు. మొత్తానికి ఏపీలో అధికార విపక్షాలు ఒకరిమీదఒకరుదుమ్మెత్తిపోసుకున్నా కేసీఅర్ విషయంలో మాత్రం అంతా ఒక్క తీరుగా ఉండడం ఒకింత ఆశ్చర్యకరంగానే కాక ఆసక్తికరంగా ఉందనితాజా రాజకీయ పరిణామాలు కన్పించడం శుభ సూచకమని రాజకీయ పరిశీలకులు సైతం అభిప్రాయం వ్యక్తంచేయడం విశేషం.

# తెలంగాణకు బీసీ సీఎం

మొదటిపేజీ తరువాయి..

ఈపార్టీలో అంతర్గత విబేధాలుసర్వసాధారణం.ఆపార్టీలో ఎవరికి ఏ పదవీ శాశ్వతం కాదు.ఏ మేరకు లాబీయింగ్ చేయగలిగితే అంత మంచి పదవి వస్తుంది. ఇదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్ లో అదే జరుగుతోందని టాక్! కాంగ్రెస్ లో ముందునుండి ఉన్న తమకు కాదని రేవంత్ రెడ్డిని సీఎం చేయడం పై ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భట్టి విక్రమార్క లాంటి వారు గుర్రుగా ఉన్నారు. అవకాశం లేక రేవంత్ కు సహకరిస్తున్నారే తప్ప వీరికి సీఎం పదవిపై ఆశ చావలేదు. ఇక ఇప్పుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వంటివారు కూడా సీఎం రేసులోకి వచ్చారు. వీరంతా తెరవెనక ముఖ్యమంత్రి పదవికోసం కాంగ్రెస్ అధిష్టానం వద్ద లాబీయింగ్ చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది.

**ఇది పసిగట్టిన రేవంత్ తన పదవి ఊడకుండా డిల్లీ చుట్టూ ప్రదక్షిణలు**
ఇది పసిగట్టిన రేవంత్ రెడ్డి తన ముఖ్యమంత్రి పదవి ఊడకుండా డిల్లీ చుట్టూప్రదక్షిణలు చేస్తున్నారట. తన వ్యతిరేక వర్గానికి చెక్ పెట్టేందుకే ఆయనకూడా డిల్లీ వేదికగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. అందులోభాగమే ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షిపైవేటు.తనవ్యతిరేక వర్గానికి సపోర్ట్ చేస్తున్నారనే ఆమెపై రేవంతే వేటు వేయించారనే ఓ ప్రచారం జరుగుతోంది. సీఎం డిల్లీలో ఉండగానే తెలంగాణ ఇంచార్జ్‌ని మార్చడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

**కలక్టర్లకు ఉన్నతాధికారులకు రేవంత్ వార్నింగ్ అందులో భాగమేనా?**
నాయకులువస్తుంటారుపోతుంటారు కానీ ఐఏఎస్, ఐపీఎస్ లు మాత్రం ఎప్పుడూ ప్రజాసేవలోనే ఉండాలి. ప్రజా ప్రయోజనాల కోసమే ఆలోచించాలి. ఇటీవల ఓ ప్రైవేట్ కార్యక్రమంలోపాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి చేసిన కామెంట్స్. ఈ మాటలు సివిల్ సర్వెంట్స్ కుచురకలంటిస-్తున్న తీరుచూస్తే అంతరార్థం మాత్రం వేరేలా వున్నట్లు అనిపిస్తోంది. కొందరు ఉన్నతాధికారులు వేరేనేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారా? కొందరుఉన్నతాధికారులువేరేనేతల అనుకూలంగా పనిచేస్తున్నా సీఎం రేవంత్ దృష్టికివచ్చినట్లు తెలుస్తోంది మరీముఖ్యంగా ఐఏఎస్ ఐపీఎస్ లు తమపదోన్నతుల కోసమో?ఇంకా వేరే ఏదైనా ఆశించో? కొందరు నాయకులు ఎలా చెబితే అలా చేస్తుంటారు.ఇలాఅధికారుల్ని చేతిలోపెట్టుకుని తనపై పైచేయి సాధించాలని అనుకుంటున్న తన సహచరనాయకులకుచెక్ పెట్టేందుకు రేవంత్ ఐఏఎస్,ఐపీఎస్ లపై గరం అయ్యారనే ప్రచారం జరుగుతోంది.

**రేవంత్ కు పదవీగండం తప్పదన్న ప్రతిపక్షాల అనుమానాలకు బలం?**
మొత్తంగా రేవంత్ వరుస డిల్లీ పర్యటనలు, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మార్పు, ఇప్పుడు ఐఎఎస్, ఐపిఎస్ లకు వార్నింగ్! ఇవన్నీ చూస్తుంటే రేవంత్ కు పదవీగండం ఉందన్న ప్రతిపక్షాల అనుమానాలకు బలం చేకూరుతోంది. మరి నిజంగానే తెలంగాణ సీఎంను మార్చేందుకు తె-రవెనక ఏవయినా ప్రయత్నాలు జరుగుతున్నాయా? అందుకోసమే కాంగ్రెస్ నాయకులు బీసీ నినాదం ఎత్తుకున్నారా?అన్నది భవిష్యత్ రాజకీయాలే తేలుస్తాయని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రకాశం జిల్లాకు పట్టి పీడిస్తున్న అవినీతి చెదలు..?

ఉపాధిహామీ పథకంలో నీకు సగం..నాకు సగం..?
రెవిన్యూ శాఖలో రికార్డుల ట్యాంపరింగ్ పై చర్యలు శూన్యం..?
జిల్లా వ్యాప్తంగా లోపించిన పారిశుద్ధ్య పనుల నిర్వహణ..?
నిత్యం కరెంటు కోతలతో విద్యుత్ శాఖ ప్రశ్నార్ధకంగా నిత్యం నరకంలో ప్రజలు..?
అందని ద్రాక్ష పండు వలె..ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు..?
చెరువుల కబ్జాలను ప్రోత్సహిస్తున్న ఇరిగేషన్ అధికారుల లొల్లి..?
సివిల్ పంచాయతీలలో నిమగ్నమైన కొందరు పోలీస్ అధికారుల బరితెగింపు..?
ప్రతి గ్రామంలో రేషన్ మాఫియాతో..త-యారైన రీసైక్లింగ్ బియ్యం..?
ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమైన తూనికల కొలతల అధికారులు..?
కనిపించని వివిధ శాఖల నిఘా విభాగాల వైఫల్యాలు..?
అడవులనే భక్షిస్తున్న కొందరు అవినీతి అటవీశాఖ అధికారుల తీరు..?
ప్రభుత్వ పరిపాలనకు అడ్డంకులుగా మారిన తెల్ల చొక్కాలు..?
జిల్లాలో విద్యా,వైద్యం,రక్షణ,న్యాయం నీటి మీద రాతలు వలె..?
వెలుగొండను పూర్తి చేయకపోవడంలో..స్వార్థంతో నిండిన ప్రభుత్వాలు..?
వన్యప్రాణులకు రక్షణ లేకుండా చేస్తున్న మానవ మనుగడతో పెనుముప్పు..?
పలు స్వచ్ఛంద సంస్థలలో గల్లంతయిన అంతఃకరణ శుద్ధి..?














ప్రభుత్వ పలు శాఖల ఎంక్వరీలు..కేవలం కాగితాలకే పరిమితం..?
పెట్టుబడిదారులతో..పలు బ్యాంకుల అధికారులు బోగస్ పత్రాలతో కోట్లాది రూపాయలు స్వాహా..?
రికవరీల పై శ్రద్ధ చూపని..ప్రభుత్వ అవినీతి అధికారుల వ్యవహార తీరు..?
సామర్థ్యం చూపలేకపోతున్న అవినీతి నిరోధక శాఖ..?
డబ్బు వ్యామోహంతో..ప్రకృతికి నిప్పు పెడుతున్న ఓ మానవుడా మేలుకో..?
కులగజ్జితో ప్రభావంతో.. ప్రజలకు పట్టని అభివృద్ధి,సంక్షేమం..?
దళితుల స్మశాన వాటికల పై కన్నేసిన..అగ్రవర్ణాల పెద్దలు..?
అవినీతిమయంలో పెట్రేగిపోతున్న ప్రభుత్వ సమాచార శాఖ..?
ప్రభుత్వ నిర్బంధనలను అతిక్రమించిన.. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**
పైన పేర్కొన్న పలు అంశాల పై ప్రకాశం జిల్లా వ్యాప్తంగా జరిగినటువంటి న్యాయ,అన్యాయాల పై ప్రతి సోమవారం నాడు ప్రత్యేక కథనంతో వీక్షకుల ముందుకు నీలగిరి వార్త దినపత్రిక బ్యూరో ఇన్చార్జి మీ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్....



# కారణజన్ముడు కేసీఆర్ !

మొదటిపేజీ తరువాయి..

భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.

# ప్రజలే ఫస్ట్.. ప్రభుత్వం విధానం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి సదరు బస్సు సమయానికి బయలుదేరిందా...నిర్ధేసిరచిన సమయానికి గమ్యానికి తీసుకువెళ్లారా..బస్ స్టాండ్ లో సదుపాయాలు ఎలా ఉన్నాయి అనే అంశాలపై ప్రయాణికుల నుంచి తీసుకున్న ఫీడ్ బ్యాక్ పై చర్చించారు. ఆర్టిసి బస్సుల సేవలపై ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి ప్రతి బస్సులో క్యూ ఆర్ కోడ్ అందుబాటులో ఉంచాలని సిఎం తెలిపారు. బస్ స్టాండ్ లలో మౌళిక సదుపాయాలపై (తాగునీరు, టాయిలెట్లు, కుర్చీలు) ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారని నివేదిక చెప్పగా...దాన్ని సరిదిద్దాలని సిఎం సూచించారు. ఇప్పటికి 1100 బస్సుల్లో క్యూ ఆర్ కోడ్ పెట్టామని అధికారులు చెప్పగా....మొత్తం 11 వేల బస్సులతో పాటు బస్ స్టాప్ లు, బస్ స్టేషన్ లలో కూడా విరివిగా క్యూర్ ఆర్ కోడ్ ఉంచి...ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు తీసుకోవాలన్నారు. అలాగే బస్ స్టాండ్ లలో ఉండే క్యాంటీన్ లలో ఆహారం, ధరలు వంటి వాటిపైనా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని...తద్వారా నాణ్యమైన సేవలు అందేలా చూడవచ్చని సిఎం అన్నారు.చెత్త నుంచి కంపోస్ట్ తయారీపంచాయతీ రాజ్ శాఖ పరిధిలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాల పనితీరుపై ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. మీ గ్రామంలో కంపోస్ట్ తయారీ కేంద్రం ఉందా, పని చేస్తుందా...అది ఉపయోగపడుతుందా లేదా అనే ప్రశ్నలతో ఆయా గ్రామస్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. 5,859 గ్రామాల నుంచి ఈ మేరకు సమాచారం తీసుకున్నారు. ఈ కేంద్రాలు మరింత ఎఫెక్టివ్ గా పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నట్లు సర్వే ద్వారా వెల్లడైంది. 2014-19 మధ్య కాలంలో చెత్త నుంచి కంపోస్ట్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశామని...ఈ కార్యక్రమాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని...మళ్లీ అన్ని కేంద్రాలను వినియోగంలో తేవాలని సిఎం సూచించారు. దీనితో పాటు రేషన్ సరుకుల పంపిణీ పైనా ఫీడ్ బ్యాక్ ఆధారంగా సమీక్ష చేశారు. రేషన్ సరుకుల పంపిణీలో తీసుకోవాల్సిన దానికంటే ఎక్కువ ధర తీసుకుంటున్నారని అక్కడక్కడా లబ్ధిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులను సిఎం ప్రశ్నించారు. రేషన్ వ్యవహారంలో అవినీతి ఉండకూడదని స్పష్టం చేశారు. రేషన్ బియ్యం ఇంటింటికీ సరఫరా పై వస్తున్న ఫిర్యాదులపైనా లోతుగా విచారణ జరిపాలని సిఎం అధికారులను ఆదేశించారు.కేవలం చర్చలే కాదు...చర్యలు ఉండాలి!ప్రతివారం ఓ నాలుగు శాఖల్లో పథకాలు, కార్యక్రమాల అమలుపై ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని దానిపై సమీక్ష చేస్తానని సిఎం అధికారులకు తెలిపారు. ప్రతిశాఖ గాడిన పడాలని.... సేవల్లో మార్పు కనిపించాలని సిఎం అన్నారు.

# ఇసుక దందాపై కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి..

ఇండ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేయడానికి అక్రమ రవాణా అడ్డుకట్ట తప్పనిసరి అని సీఎం పేర్కొన్నారు. అందుకే, అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపడంతోపాటు, ప్రభుత్వ పథకాలకు అవసరమైన ఇసుక సరఫరా నిరాటంకంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు**
రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో ఎక్కడా మంచినీటి సమస్యరాకుండా చూడాలని సాగు,తాగునీటిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీచేశారు. ఎండాకాలంలో ఎక్కడా తాగు,సాగునీటి సమస్య రావొద్దని..ప్రణాళిక ప్రకారం అధికారులు ముందుకెళ్లాలని ఆదేశించారు. ఎండలు పెరిగే కొద్దీ గడ్డు పరిస్థితులు తలెత్తుతాయి..రాబోయే 3 నెలలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్ర సా-ధయికెళ్లి పరిస్థితులను అంచనా వేయాలని చెప్పారు. పంటలు ఎండిపోకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు సీఎం రేవంత్. కొత్త రేషన్ కార్డులు జారీ, తాగు, సాగునీరు, ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలోని జలాశయాల్లో నీటి నిల్వలపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు.ప్రాజెక్టుల్లో నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.శ్రీశైలం,నాగార్జున సాగర్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని చెప్పారు రేవంత్. నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా చూడాలి.. దీని టెలిమెట్రీ విధానం అమలు చేయాలని ఆదేశించారు. టెలిమెట్రీ విధానానికి అయ్యే ఖర్చును ప్రభుత-్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలోని ఇసుక రీచ్‌లలో వెంటనే తనిఖీలు చేపట్టాలని సీఎం రేవంత్.. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖ అధికారులకు చెప్పారు. ఓవర్ లోడ్, అక్రమ రవాణాపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని ఆదేశించారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

మంగళవారం 18-2-2025





## మార్కాపురం జిల్లా హాస్పిటల్‌ను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన కందుల నారాయణ రెడ్డి





**మార్కాపురం, ఫిబ్రవరి 17,నీలగిరి వార్త :**
సోమవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదటిగా ఆస్పత్రిలో స్టోర్ రూమ్ లో వెంటిలేటర్ లు నిరుపయోగంగా పడేసి ఉండటం తో హాస్పిటల్స్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఐసీయూ కు తాళం వేసి ఉండటం గమనించి దానిని ఓపెన్ చేయించి ఐ సి యు ఎందుకు వాడడం లేదో ఆరా తీశారు. ఐసీయూలో ఏసీల కొరత ఉండటంతో తెరవలేదన్నారు. త్వరలోనే ఏసీలు అందజేస్తానని తిరిగి ఐసీయూ ని ప్రారంభిస్తే రోగులకు ఉపయోగంగా ఉంటుందని సిబ్బందికి తెలియజేశారు.అనంతరం చిల్డ్రన్ వార్డ్ ను తనిఖీ చేశారు. దయాలసిస్ కేంద్రానికి వెళ్లి ఆసుపత్రి సిబ్బంది అందిస్తున్న సేవలపై పేషెంట్లను ఆరా తీశారు. నిన్న ప్రమాదవశాత్తు రోడ్ యాక్సిడెంట్ లో చనిపోయిన వారి మృతదేహాలను మార్చురీలో పరిశీలించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పేరుకే జిల్లా ఆసుపత్రి... అందని మెరుగైన వైద్య సేవలు




**మార్కాపురం , ఫిబ్రవరి 17,నీలగిరి వార్త :**
సోమవారం మార్కాపురం ఏరియా హాస్పిటల్ ను ఎం పి జే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ బృందంలో యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొని హాస్పిటల్ మొత్తం కలియ తిరిగి అన్ని వార్డులను సందర్శించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లా హాస్పిటల్లో 80 మంది డాక్టర్లు, అందులో స్పెషలిస్ట్ కూడా ఉన్నారని అలాగే నర్సింగ్ స్టాఫ్ అవసరం మేరకు ఉన్నారని, 370 పడకలతో ఓపిలు రోజుకు 700 వరకు వచ్చేవని, ప్రస్తుతం 19 మంది డాక్టర్లు మాత్రమే ఉన్నారని, ఓపిలు సగానికి సగం పడిపోయాయని, అత్యవసర సేవల ఐసీయు కూడా లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశ పడ్డారని, కాని గతంలో సదుపాయాలు కూడా కోల్పోయిన తీరు చూస్తుంటే ఈ ప్రాంతం పై కూటమి ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులకు ఎంతటి ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చు అని, ఇప్పటికే మెడికల్ కళాశాల పనులను ఆపి వారెంటో ప్రజలకు చూపించారన్నారు. ఈ ప్రాంతంలో ఏమైనా ప్రమాదాలు జరిగితే ఒంగోలు లేదా గుంటూరు పోయే పరిస్థితి ఉందని, ఈ లోపే రోగి పరలోకంకు చేరుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. వెను వెంటనే ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎంపి ప్రత్యేక దృష్టి సారించి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని, లేకపోతే ప్రజా సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీజే పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, నాయకులు షేక్ అబ్దుల్ రసూల్, పి మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువ కాంగ్రెస్ నాయకుడు మత్స్యశాఖ మాజీ చైర్మన్ బయ్య తిరుపతి మృతి

**కూకట్ పల్లి ఫిబ్రవరి 17**



ఆత్మకూర్ మత్స్యశాఖ మాజీ చైర్మన్ పరకాల నియోజకవర్గ బీసీ కన్వీనర్ బయ్య తిరుపతి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆదివారం రాత్రి దుర్మరణం చెందాడు. నీరుకుళ్ళ పెద్ద చెరువు చేపల విషయంలో సొసైటీ చైర్మన్ పిట్టల ప్రభాకర్ మానగాని సాంబమూర్తి పిట్టల వనం తో చేపల రవాణా విషయంలో బ్యారం కుదుర్చుకొని తిరిగి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో దుర్మరణం పాలయ్యాడు. కాంగ్రెస్ పార్టీకి మత్స్యశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన బయ్య తిరుపతి మరణం పట్ల ఆత్మకూరు మండల ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు. మత్స్యశాఖ జిల్లా అధికారులు ఈ విషయమే స్పందించి బయ్య తిరుపతి కుటుంబానికి సహాయం చేయాలని ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మత్స్యశాఖ చైర్మన్ లు సొసైటీ సభ్యులు కోరుకుంటున్నారు.

## రుణమాఫీ కాలేదని బ్యాంకు ఎదుట బైకును తగలబట్టిన రైతు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:**



2023 శాసనసభ ఎన్నికల్లో ప్రచారంలో రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని రైతులకు భరోసా ఇచ్చారు. పదేళ్లు పరిపాలించిన కేసీఆర్ లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయకపోవడంతో, రేవంత్ రెడ్డి చేసిన హామీ రైతులను ఎంతో ఆకర్షించింది. గులాబీ ప్రభుత్వానికి గుడ్ బై చెప్పి, రేవంత్ రెడ్డి సర్కార్ను గద్దె ను ఎక్కించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం చేపట్టాలని రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన రేవంత్ రెడ్డి సర్కార్ అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేశాము అని గొప్పగా చెప్పుకుంటున్నారు. కానీ చాలామంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ జరగకపోవడంతో కొంతమంది రైతులు ఇప్పటికే రేవంత్ రెడ్డి పై అసంతృప్తిగా ఉన్నారు. మరి కొంతమంది తమకు రుణమా కాలేదంటూ బ్యాంకుల ముందు ఆందోళన చేస్తున్నారు. తాజాగా నాగర్ కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల కేంద్రంలోని బరోడా బ్యాంక్ ఎదుట బైకును తగలబట్టిన రైతు.రుణమాఫీ కాలేదని మనస్థాపానికి గురైై బ్యాంకు ఎదుట తన బైకును తగలబట్టిన గోలగుండం గ్రామానికి చెందిన చందు అనే రైతు బాధితుడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు.

## ప్రకాశంజిల్లాకు పట్టిపీడిస్తున్న అవినీతి చెదలు..?

**బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త**

ఉపాధిహామీ పథకంలో నీకు సగం..నాకు సగం..?
రెవిన్యూ శాఖలో రికార్డుల ట్యాంపరింగ్ పై చర్యలు శూన్యం..?
జిల్లా వ్యాప్తంగా లోపించిన పారిశుధ్య పనుల నిర్వహణ..?
నిత్యం కరెంటు కోతలతో విద్యుత్ శాఖ ప్రశ్నార్థకంగా నిత్యం నరకంలో ప్రజలు..?
అందని ద్రాక్ష పండు వలె..ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు..?
చెరువుల కబ్జాలను ప్రోత్సహిస్తున్న ఇరిగేషన్ అధికారుల లొల్లి..?సివిల్ పంచాయతీలలో నిమగ్నమైన కొందరు పోలీస్ అధికారుల బరితెగింపు..?
ప్రతి గ్రామంలో రేషన్ మాఫియాతో..తయారైన రీసైక్లింగ్ బియ్యం..?
ప్రభుత్వ కార్యాలయాలకు పరిమితమైన తూనికల కొలతల అధికారులు..?
కనిపించని వివిధ శాఖల నిఘా విభాగాల వైఫల్యాలు..?
అడవులనే భక్షిస్తున్న కొందరు అవినీతి అటవీశాఖ అధికారుల తీరు..?
ప్రభుత్వ పరిపాలనకు అడ్డంకులుగా మారిన తెల్ల చొక్కాలు..?
జిల్లాలో విద్యా,వైద్యం,రక్షణ,న్యాయం నీటి మీద రాతలు వలె..?
వెలుగొండను పూర్తి చేయకపోవడంలో..స్వార్థంతో నిండిన ప్రభుత్వాలు..?




వన్యప్రాణులకు రక్షణ లేకుండా చేస్తున్న మానవ మనుగడతో పెనుముప్పు..?
పలు స్వచ్ఛంద సంస్థలలో గల్లంతయిన అంతఃకరణ శుద్ధి..?
ప్రభుత్వ పలు శాఖల ఎంక్వైరీలు..కేవలం కాగితాలకే పరిమితం..?
పెట్టుబడిదారులతో..పలు బ్యాంకుల అధికారులు బోగస్ పత్రాలతో కోట్లాది రూపాయలు స్వాహా..?
రికవరీల పై శ్రద్ధ చూపని..ప్రభుత్వ అవినీతి అధికారుల వ్యవహార తీరు..?
సామర్థ్యం చూపలేకపోతున్న అవినీతి నిరోధక శాఖ..?
డబ్బు వ్యామోహంతో..ప్రకృతికి నిప్పు పెడుతున్న ఓ మానవుడా మేలుకో..?
కులగజ్జితో ప్రభావంతో.. ప్రజలకు పట్టని అభివృద్ధి, సంక్షేమం..?
దళితుల స్మశాన వాటికల పై కన్నేసిన..అగ్రవర్ణాల పెద్దలు..?
అవినీతిమయంలో పెట్రేగిపోతున్న ప్రభుత్వ సమాచార శాఖ..?
ప్రభుత్వ నిర్బంధనలను అతిక్రమించిన.. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు
పైన పేర్కొన్న పలు అంశాల పై ప్రకాశం జిల్లా వ్యాప్తంగా జరిగినటువంటి న్యాయ,అన్యాయాల పై ప్రతి సోమవారం నాడు ప్రత్యేక కథనంతో వీక్షకుల ముందుకు నీలగిరి వార్త దినపత్రిక బ్యూరో ఇన్చార్జి మీ కంచర్ల నాగేశ్వరరావు గౌడ్....

## రైతు కూలీ కుటుంబాలను ఆదుకోండి: షేక్ సైదా డిమాండ్

**మార్కాపురం ,ఫిబ్రవరి 17, నీలగిరి వార్త :**
ఆదివారం మార్కాపురం పట్టణం కొండారెడ్డి కాలనీకి చెందిన దాదాపు 30 మంది పేద కూలీలు మిర్చి కోతలకు మార్కాపురం నుంచి పెద్దారవీడు మండలం చట్ల మిట్ట గ్రామానికి మినీ వ్యాన్ లో ప్రయాణించి తిరుగు ప్రయాణంలో నికరం పల్లి వద్ద టైర్ పంచర్ కావడం, అదుపుతప్పి రోడ్డు మీద బోల్తా పడటంతో మృతి చెందిన షేక్ మున్ని (35) అరబోలు లక్ష్మీదేవి (40) కుటుంబా లకు ఒక్కొక్క కుటుంబానికి పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త షేక్ సైదా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం లో పొలంలో కరెంట్ స్తంభానికి ట్రాక్టర్ గుద్దుకొని బోల్తా పడి ఆరుగురు మహిళ కూలీలు మరణిస్తే ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించిందని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది వ్యవసాయ సీజన్ కాబట్టి వ్యవసాయ కార్మికులు తమ కుటుంబాల పోషణ నిమిత్తం జిల్లాలో అనేక ప్రాంతాల్లో రోజువారి కూలీలు పొట్ట చేత పట్టుకుని వ్యవసాయ పనులకు వెళ్తున్నారని ప్రమాదం అని తెలిసిన తప్పని పరిస్థితుల్లో ఆటోల్లో, బస్సుల్లో, లారీల్లో ప్రయాణించి మిర్చి కోత పనులకు వెళుతున్నారని వారికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని సైదా అన్నారు. ఈ ప్రమాదంలో “ రెక్క ఆడితే కానీ డొక్క నిండని ”పేదల బ్రతుకులు రోడ్డు ప్రమాదాల రూపంలో చితికి పోతున్నాయనీ అలాంటి కుటుంబాలను ఆదుకోవలసిన కనీస ధర్మం ప్రభుత్వానిదే! అని సైదా అన్నారు. అలాగే గాయాలతో వివిధ వైద్యశాల ల్లో చికిత్స పొందుతున్న కూలీల కు ప్రభుత్వం వైద్య సాయం అందించాలని క్షతగాత్రుల కు 2. లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందించాలని సైదా ప్రభుత్వాన్ని కోరారు.



## ఓటమితో మొదలైన ప్రస్థానం తెలంగాణ గొంతుకగా ఎలా మారింది

**కెసిఆర్ జన్మదిన సందర్భంగా నీలగిరి వార్త ప్రత్యేక కథనం..**

**కూకట్ పల్లి ఫిబ్రవరి 17**
తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రాజకీయంగా ముందుండి నడిపించి.. ఒకదశలో కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో అని మొండిగా నిలిచి.. యావత్ ప్రజానికాన్ని ఏకంచేసి తెలంగాణ సాధించి విజయ ధుంధుబి మోగించిన కేసీఆర్ జీవితంలోని ముఖ్య ఘట్టాలు..
పూర్తి పేరు: కల్వకుంట్ల చంద్రశేఖర రావు..
పుట్టిన తేది: 17 ఫిబ్రవరి 1954
జన్మస్థలం: చింతమడక గ్రామం, సిద్దిపేట మండలం, మెదక్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)
విద్యాభ్యాసం: ఓస్మానియా యూనివర్శిటీలో పట్టభద్రుడిగా చదివారు.
భాషలు: తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ మాట్లాడగలరు.
పుస్తకాలు చదవడం, శాస్త్రం, చరిత్ర పట్ల ఆసక్తి, పద్యాలు చదవడం వంటివి కేసీఆర్ హాబీలుగా చెప్పొచ్చు.
చిత్తశుద్ధితో ఏ పని చేసినా విజయం మీదే..అనే సిద్ధాంతాన్ని కేసీఆర్ ఎక్కువగా విశ్వసిస్తారు.
గెలుపు, ఓటమి, అవమానాలు, పొగడ్తలు.. అంతా అయిపోయిందని అనుకునే సమయంలో నిప్పురవ్వలా తిరిగి పైకి లేచే తత్వం. కేసీఆర్.. ఈ మూడు అక్షరాలను తెలంగాణ ప్రజలు అంత సులభంగా మర్చిపోలేరు.
ఫిబ్రవరి 17వ తేదీ కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలు, ఆసక్తికర విషయాలు నీలగిరి వార్త అందిస్తున్న ప్రత్యేక కథనం...

1954 ఫిబ్రవరి 17వ తేదీన కల్వకుంట్ల రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు ప్రస్తుత సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలో జన్మించారు కల్వకుంట్ల చంద్రశేఖరావు. నిజానికి కేసీఆర్ పూర్వీకులది సిరిసిల్లా జిల్లా నర్మాలా. అయితే అక్కడ మానేరు నదిపై నిర్మించిన జలాశయం కారణంగా భూమిని కోల్పోయిన కేసీఆర్ కుటుంబం, పరిహారం తీసుకుని చింతమడకలో స్థిరపడ్డారు. కేసీఆర్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా దుబ్బాకలో జరిగింది. దుబ్బాకలో గురువుల దగ్గర ఉండి విద్యనభ్యసించారు కేసీఆర్.ఆ తర్వాత హైస్కూల్లో చదువు కోసం కేసీఆర్ సిద్దిపేట వెళ్లారు. అక్కడ హై స్కూల్ విద్యను పూర్తి చేశారు. 1969లో 14 ఏళ్ల వయసులో ఉన్నప్పుడే ఆయనకు శోభతతో వివాహం జరిగింది. వివాహం తర్వాత సిద్ధిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర, రాజనీతి శాస్త్రం, తెలుగు సాహిత్యంలో బీఏ పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచే కేసీఆర్‌కు నాయకత్వ లక్షణాలు, రాజకీయంపై ఆసక్తి ఉండేది.

**మొదట ఓటమితో మొదలైన ప్రస్థానం...**

ఇంటర్ చదువుతున్న సమయంలోనే సంజయ్ గాంధీ స్థాపించిన యూత్ కాంగ్రెస్‌లో చేరాడు. డిగ్రీలో కేసీఆర్ విద్యార్థి నాయకుడిగా ఉండేవాడు. విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తొలిసారి పోటీ చేసిన కేసీఆర్ ఓటమి పాలయ్యాడు. అయితే ఆ ఓటమి రాజకీయాల్లోకి రావాలన్న కేసీఆర్ ఆశను ఏమాత్రం తగ్గించలేదు. రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్లారు. ఈ క్రమంలోనే ఎ. మదన్ మోహన్‌తో కేసీఆర్‌కు పరిచయం ఏర్పడింది. డిగ్రీ పూర్తి కాగానే మదన్ మోహన్ దగ్గర శిష్యుడిగా చేరాడు. మదన్ మోహన్‌తో ఏర్పడ్డ సాన్నిహిత్యమే కేసీఆర్‌లో తెలంగాణపై ఆసక్తి మొదలైంది. 1978లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో మదన్ మోహన్ తరపున కేసీఆర్ ప్రచారాలు చేపట్టారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులయ్యారు. 1980లో సంజయ్ గాంధీ మరణం తర్వాత కేసీఆర్‌కి ఏం చేయాలో అర్థం కాలేదు.
1989 నుంచి 1993 వరకు టీడీపీ మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1989లో సిద్దిపేట నియోజకర్గం నుంచి గెలుపొందారు. 1992లో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీకి చైర్మన్‌గా ఏడాది పాటు వ్యవహరించారు. 1993లో ఏడాది పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1995 నుంచి 96 వరకు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. 1997 నుంచి 2000 వరకు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు.

**కెసిఆర్ రాజకీయ జీవితాన్ని మలుపు తిప్పిన సంఘటన..**
కేసీఆర్ రాజకీయ జీవితాన్ని 1999 సంవత్సరం మలుపు తిప్పిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో టీడీపీ మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలోనే చంద్రబాబు సీబీఐ మాజీ డైరెక్టర్ విజయరామరావు టీడీపీలో చేరారు. 1999 ఎన్నికల్లో విజయరామరావు ఖైరతాబాద్ నుంచి విజయం సాధించారు. ఆ సమయంలో చంద్రబాబు విజయరామరావుకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి కేసీఆర్‌కు డిప్యూటీ స్పీకర్‌గా పదవి ఇచ్చారు.
ఈ కారణంగానే కేసీఆర్ టీడీపీకి రాజీనామా చేశారని చెబుతుంటారు. అయితే కేసీఆర్ మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ నేతలు చెబుతారు. 1991 నుంచి 2001 వరకు డిప్యూటీ స్పీకర్‌గా సేవలందించిన కేసీఆర్. 2001లో టీడీపీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2003లో కొత్త రాష్ట్రాలు జాతీయ వేదిక కన్వీనర్‌గా సేవలందించారు. 2004లో 14వ లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలుపొంది తొలిసారి ఢిల్లీకి వెళ్లారు. ఆ తర్వాత క్యాబినెట్ హోదాలో కార్మిక మంత్రిగా సేవలందించారు. అయితే 2006 సెప్టెంబర్ 23న లోక్‌షభకు రాజీనామా చేసిన కేసీఆర్ అదే ఏడాది డిసెంబర్ 7న జరిగిన ఉప ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గం నుంచే గెలుపొందారు.ఇక 2009లో కేసీఆర్ టీడీపీతో చేతులు కలిపారు. తెలంగాణ సాధనే తమ ఏకైక లక్ష్యమని ఇందుకోసం ఎవరితో అయినా పొత్తుకు సిద్ధమని ఆ సమయంలో కేసీఆర్ తేల్చి చెప్పారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి గెలిచింది. టీడీపీ కూటమి పరాజయం మూటగట్టుకుంది. ఇక ఆ తర్వాత 2009 సెప్టెంబర్ 2వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఆ తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని మరోసారి ఉధృతం చేశారు.

**కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో.నినాదంతో ముందుకు...**
2009 నవంబర్ 29వ తేదీన 'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదంతో సిద్ధిపేటలో ఆమరణ దీక్షకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి సిద్ధిపేటకు వస్తున్న కేసీఆర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు



తరలించారు. అరెస్ట్ చేసినా తన దీక్షను కొనసాగిస్తున్నట్లు కేసీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడం, ఉస్మానియా విద్యార్థులు సైతం తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడం, సకల జనుల సమ్మె విజయవంతంగా సాగడంతో 2009 డిసెంబర్ 9వ తేదీన అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.
దీంతో కేసీఆర్ దీక్షను విరమించారు. ఆ తర్వాత సీమాంధ్ర నాయకుల ఒత్తిడి, సమైక్యాంధ్ర ఉద్యమం నేపథ్యంలో కొన్ని రోజులు ఆగిన తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 2014లో వేగం పెరిగింది. 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్‌సభలో తెలంగాణ బిల్లును ఆమోదించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాజ్యసభలో కూడా ఈ బిల్లకు ఆమోదం లభించింది. మార్చి 1వ తేదీన రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో 2014 జూన్ 2వ తేదీన అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

**తెలంగాణ స్వరాష్ట్రంలో.....**
కొట్లాడి సాధించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా నియమితులై చరిత్రలో చెరగని ముద్ర వేశారు కేసీఆర్. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ 63 స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రాన్ని అధికారికంగా ప్రకటించిన రోజే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. ఇక 2018లో ఆరు నెలల ముందే ఎన్నికలు వెళ్లిన కేసీఆర్ మరోసారి విజయం సాధించారు. ఈసారి స్థానాలు మరింత పెరిగాయి. టీఆర్ఎస్ ఏకంగా 88 స్థానాల్లో గెలిచి విజయ దుందుభిని మోగించింది.కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో మిషన్ భగీరథ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, హరితహారం, టీఎస్ఐపాస్, ఆసార పథకం, రైతుబీమా వంటి అనే సంస్కరణలు తీసుకొచ్చారు. ఇక ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాలేకపోయారు. పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చి దేశ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న కేసీఆర్ ఆశ ఫలించలేదు. 2023 డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవలం 39 సీట్లకే పరిమితమైంది. కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచి విజయం సాధించింది. ఇలా మలుపు తిరిగిన కేసీఆర్ చరిత్ర మరెన్నో అవకాశాల దిశగా పయనిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు...

## నిరుపేద కుటుంబాలకు పెద్దన్నగా పొన్నం యువసేన వ్యవస్థాపకులు రమేష్



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని కేశవాపూర్ గ్రామంలో ఇటీవల మరణించినటువంటి మేకల వంశీ వారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసిన పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మరణించినటువంటి మేకల వంశీ కుటుంబానికి అండగా ఉంటానని మండలంలోని నిరుపేదలకు ఎటువంటి కష్టం వచ్చినా సేవ చేయడానికి ఎల్లవేళలా నిరుపేదల ఇంటికి పెద్దన్నగా పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్ అండగా ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ ఈరా రమేష్ సాతూరి డాక్టర్ ప్రభాకర్ గొల్లపల్లి సంపత్ బొక్క భాస్కర్ ఎర్రోళ్ల శ్రావణ్ మాటూరి సుదర్శన్ సోదిరెడ్డి తిరుపతిరావు ఆర్కేపి కుమార్ స్వామి కేశపూర్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు ఇనుగాల సుధాకర్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ఈరా భీమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పట్టా పాస్ పుస్తకాలతో భూమి కబ్జా, ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన భూ బాధితుడు

### అక్రమార్కుల,కబ్జాదారుల నుండి నా భూమిని నాకు ఇప్పించండి కలెక్టర్ కు ఫిర్యాదు

### మహమ్మద్ నగర్ కు చెందిన వడ్ల అంజయ్య



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 17:

మెదక్ జిల్లాలో కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ కు చెందిన వడ్ల చంద్రయ్య సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నకిలీ పత్రాలు, నకిలీ పట్టా పాస్ పుస్తకాలు సృష్టించి మా ఐదు ఎకరాల భూమిని అక్రమార్కులు స్వాధీనం చేసుకున్నారని,మా పొలంలో పంటలు వేస్తూ బెదిరింపులకు గురి చేస్తు న్నారని కబ్జాదారుల నుంచి కలెక్టర్ సార్ మా భూమిని ఇప్పించి మా కుటుంబానికి న్యాయం చేయాలని మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ కు చెందిన వడ్ల అంజయ్య కలెక్టరేట్ ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా అంజయ్య విలేక రులతో మాట్లాడుతూ మహ్మద్ నగర్ కు చెందిన మా తండ్రి వడ్ల చంద్రయ్య తండ్రి రామయ్య పేరు మీద సర్వే నంబర్ 315 లో ఒక ఎకరం, 284/35 సర్వే నంబర్ రెండు ఎకరాలు, 284/51 2 ఎకరాలు,284/61 సర్వే నంబర్ లో ఒక ఎకరం 31 గుంటలు 1991-1992 సంవత్సరం నుంచి 2005 -2006 వరకు మా ఆధీనంలో ఉండగా భూమిని సాగు చేసుకున్నా మన్నారు.తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు నకిలీ పత్రాలు,పట్టా పాస్ పుస్తకాలు సృష్టించి భూమిని కబ్జా చేసుకుని పంటలు వేసుకుంటు న్నారని బాధితుడువాపో యారు.మా తల్లిదండ్రులైన వడ్ల చంద్రయ్య,నాగమ్మల సమాధులు సైతం భూమిలో ఉన్నాయని,వాటిని అక్రమార్కులు తొలగించి భూమిని సమాంతరంగా చేశారని,టేకు చెట్లను ఇతర చెట్లను నరికివేసి కరెంట్ ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేసుకు న్నారని,బోర్లు వేసి దర్జాగా పంటలు పండించుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదేంటని ప్రశ్నిస్తే అక్రమార్కులు బెదిరింపులు చేస్తూ,మాకు కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఉందని బుఖాయి స్తున్నారని అంజయ్య వివరించారు.నకిలీ పత్రాలతో భూమిని కబ్జాచేసిన అక్రమ దారులపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు విచారణ చేసి మా కుటుంబానికి న్యాయం చేయాలని అంజయ్య వేడుకున్నారు.

## కుల విభేదాలు లేకుండా సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి

### యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 17:



యువసేన లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలో జై శ్రీ దుర్గామాత గురూజీ సేవాలాల్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా మెదక్ పట్టణం కు రావడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా అడ బిడ్డలందరు,మగ బిడ్డలందరూ జై శ్రీ దుర్గా మాత, గురూజీ మహా సేవా లాల్ ఆశీర్వాదాలతో పాడి పంటలు, పశువులు, జంతువులు ఆ దేవుని ఆశీర్వాదాలతో కొంగుబంగారంగా కోరిన భక్తులకు ఆయురారోగ్యాలతో తెలంగాణ రాష్ట్రంలోని, జిల్లాలోని ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలని డాక్టర్ మోహన్ నాయక్ దేవుని పూజించారు.మన పిల్లలు మంచిగా చదవాలని అమ్మవారిని గురూజీ సేవాలాల్ ని పూజించారు. అలాగే కుల విపక్షంగా ఎవరైనా బెదిరిస్తే వారిని చంపెయ్యాలి అని భరోసా ఇవ్వడం జరిగింది.అలాగే ప్రతి ఒక్క గడప గడప కీ చదువు కొని ఉద్యోగాలు పొందాలని ఆ దేవుని ఆశీస్సులతో రాష్ట్ర, జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతునని ఆయన తెలిపారు.

## మండలంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎల్కతుర్తి మండల పార్టీ బిఆర్ఎస్ నాయకులు



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు అలాగే కార్మెల్ స్కూల్లో పండ్లు పంపిణీ చేసిన అనంతరం సొసైటీ ఆవరణలో చెట్లు నాటి పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కలగానే మిగిలిపోతున్న తరుణంలో బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమ నాయకులుగా ముందుండి ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా తెలంగాణ కోసం సంబంధం వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకులు కెసిఆర్ అన్నారు సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు. మున్ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా 71 వ జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ పక్షాన తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడ్డ శేషగిరి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు కుర్ర సాంబమూర్తి గౌడ్ దేవేందర్రావు వెంకటేష్ యాదవ్ అంబాల రాజ్ కుమార్ చెవుల కొమురయ్య ప్రేమ్ సాగర్ రావు వేముల శ్రీనివాస్ నవీన్ రావు బాపూరావు రవీందర్ రాజేందర్ భగవాన్ గౌడ్ సురేష్ యాదవ్ తిరుపతి రాజారాం ప్రవీణ్ కుమార్ సందీప్ కార్తీక్ సతీష్ మహిళ నాయకులు మేరీ భాగ్య అనూష రజిత కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సాతూరివెంకన్న మాదిగను పరామర్శించిన జెఎస్ఆర్

### ఆధైర్య పడొద్దు నేనున్నానంటున్న జెఎస్ ఆర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి జెఎస్ఆర్ సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో దామెర గ్రామానికి వెళ్లి పరామర్శించి జెఎస్ఆర్ ఈ సందర్భంగా జెఎస్ఆర్ (జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి) మాట్లాడుతూ చిన్నతనంలోనే కుటుంబ స్వలాభం కోసం కాకుండా జాతికి జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ స్థాపించినటువంటి దండోరా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించి జాతికి అందవలసిన ఫలాలు చివరి దశలో జరుగుతున్నటువంటి మహెూన్నతమైన ఉద్యమం కోసం శ్రమిస్తున్న క్రమంలో పెరాలసీస్ వ్యాధి రావడం చాలా బాధాకరమైన విషయం అని అతి త్వరలోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తో కలిసి మరోసారి వస్తామని అన్నారు అదేవిధంగా ఉద్యమ కార్యచరణ లో భాగంగా పర్యటిస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగతో జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి చరవాణిలో మాట్లాడి ఇవ్వగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో మీ యొక్క శ్రమ గుర్తుందని సహాయ సహకారాలు అందించే విషయంలో ఎంతో కొంత సమకూరుస్తానని మందకృష్ణ మాదిగ హామీ ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 17:

బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ 71 వ జన్మదిన వేడుకలు మెదక్ బిఆర్ ఎస్ పార్టీ కార్యాల యంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టిజగపతి,కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు.71 వ జన్మదిన పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వృక్షార్చన కార్యక్ర మంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి కేసీఆర్ మాట్లాడుతూ కెసిఆర్ ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు. అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమ వుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసీఆర్ కు దక్కుతుంద న్నారు.పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు బట్టి జగపతి కృష్ణారెడ్డి,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్,విశ్వం, పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి,జుబేర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం చంద్రకళ,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు చింతల నర్సింలు, మోచి. కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కందెల సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు,శ్రీనివాస్గౌడ్, ఫాజిల్,ఇస్మాయిల్,సాప. సాయిలు, మేకల సాయిలు, సాప.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్,శ్రీనివాస్, యాదగిరి, నారాయణ, సురేష్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్, అమీర్ చాంద్ పాషా ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో (58 ) అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు వంటి దరఖాస్తులు రావడం జరిగాయి. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జిల్లా, మండల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, తమ శాఖకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలోని అధికారులతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ఎల్.ఆర్.ఎస్., ధరణీ వంటి వాటిని పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీ, మొక్కల పెంపకం వంటి వాటిపై సమీక్షలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలకు సంబంధిత శాఖల అధికారులు రిజైన్డర్స్ ఇవ్వాలని అన్నారు. వీటిపై త్వరలో సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు నేటి నుండి 28 వరకు ఇటీవల సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత ఫొఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చుని, లేదా ప్రభుత్వం ఇట్టి విషయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 040- 21111111 నకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సదరు కుటుంబ వివరాలు తెలియజేయవచ్చుని, అట్టి వివరాల ఆధారంగా ఆ కుటుంబం వద్దకు సిబ్బందిని పంపించి సర్వే వివరాలను తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి వచ్చే సమాచారాన్ని సం బంధిత మండల అధికారులకు పంపించడం జరుగుతుందని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. లేదా ప్రభుత్వ వెబ్ సైట్ నుండి దరఖాస్తును డౌన్ లోడ్ చేసుకొని పూర్తి వివరాలు నమోదు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో అందించవచ్చుని తెలిపారు. అట్టి వివరాలు ఆన్ లైన్ లో పొందపరాచడం జరుగుతుందని తెలిపారు.

## మంబోజిపల్లి గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### టిఆర్ఎస్వి జిల్లా నాయకులు గంజి నవీన్



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 17:

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు మెదక్ మండలం మంబోజిపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు గంజి నవీన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ రావు పిలుపుమేరకు వృక్షార్చనలో కార్యక్రమం లో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు.గ్రామంలో గల గవర్నమెంట్ స్కూల్లో విద్యార్థులకు కెసిఆర్ జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్ పెన్నులు పెన్సిల్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## తెరట్టుపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



గట్టుప్పల నీలగిరి వార్త

గట్టుప్పల మండలం తేరటుపల్లి బిఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గొరిగే సత్తయ్య , మాజీ సర్పంచ్ మలిగే శ్రీశైలంలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కొరకు కొట్లాడి రాష్ట్ర ప్రజలందరినీ ఏకం చేసి రాష్ట్రాన్ని సాధించి తొలి ముఖ్యమంత్రిగా పది సంవత్సరాలు ప్రజలకు రైతులకు పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన కెసిఆర్ పుట్టినరోజు తెరటుపల్లి గ్రామంలో జరుపుకోవడం సంతోషించ తగ్గ విషయమని కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని , మళ్లీ కెసిఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రావాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మండలి కృష్ణ బరిగెల లింగయ్య చెరుకుపల్లి వెంకటయ్యమలిగే లింగస్వామి మాజీవార్డు మెంబర్ కళమ్మ వెంకటేష్ మల్లేష్ కట్ట స్వామి గొరిగే శంకర్ పగిళ్ల సైదులు బొట్ట సుప్రీం బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు: లక్ష్మణ్ రావు ఠాకూర్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్ మండల హెడ్ క్వార్టర్స్లో ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రుల అమూల్యమైన ఓటు కోసం డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మండలమైనార్టీ అధ్యక్షులు హిమాం ,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్ ,మండల నాయకులు సుధాకర్ ఫారుక్ బాయ్, మన్నె వెంకట్ ,రాజు ,ఏఎంసీ డైరెక్టర్లు తెలుగు నాగేశ్వర్ కిష్టాపర్ , హరిపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## (కేసీఆర్)కి వృక్షార్చనతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

● పటాన్‌చెరు పట్టణ పరిధిలోని కృషి డిఫెన్స్ కాలనీలో హరిత ప్రేమికుడు, రైతు బాంధవుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని హరితసేన ఇంచార్జ్ కార్తిక్ ఆధ్వర్యంలో వృక్షార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ మొక్కలు నాటుతూ, కేసీఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం కీలక పరిణామం అని, ఆయన మానసపుత్రిక అయిన హరితహారం ద్వారా రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దారని కొనియాడారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైతేనే రాష్ట్రానికి శ్రీరామరక్ష లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్ , జనార్దన్ , అమరేందర్ రెడ్డి కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు మదన్మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

నిజామాబాద్ పట్టణంలో జిల్లా ఇంచార్జి %డ% రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి నిజామాబాద్ - మెదక్ - కరీంనగర్ - ఆదిలాబాద్ జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్షా కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్ .ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు , ఎమ్మెల్సీస్ మాజి శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ ప్రెసిడెంట్స్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా వేములవాడ టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కోడెమొకు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేసి కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ లు నిమ్మశెట్టి విజయ్ గోలి మహేష్ మారం కుమార్ సిరిగిరీ చందు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ వెంగల శ్రీకాంత్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి పట్నాలు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అర్బన్ మండలం మారుపక గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ పట్నం బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ శ్రీకృష్ణ యాదవ సంగ సభ్యులందరూ కలిసి మల్లికార్జున స్వామి వారి దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు అంగరంగ వైభవంగా మల్లన్న స్వామికి పట్నాలు వేసి ఒగ్గు కళాకారులతో ఒగ్గు కథలతో స్వామి వారిని మెప్పిస్తున్నారని పేర్కొన్నారు కులం ఒక బలగం బలం అని నిరూపిస్తూ అందరు కలసి ఎంతో భక్తి శ్రద్ధలతో ఆలయాన్ని నిర్మించడం గొప్ప విషయమన్నారు సట్టి వారాలలో మల్లన్న స్వామి వారికి ఎంతో నిష్ఠతో పూజలు చేస్తారని అన్నారు పేద ప్రజల కొంగు బంగారమైన ఆ మల్లన్న స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు ఆలయానికి ప్రభుత్వం తరపున సహాయ సహకారాలు తప్పకుండా అందజేస్తానని తెలిపారు.

## కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### పార్టీ కార్యాలయం, ప్రజా సంక్షేమం కోసం ఎం.అర్. వై పౌండేషన్ ఏర్పాటు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దిన వేడుకలు అభిమానుల ఆనందోత్సవాల మధ్య శేరిలింగంపల్లిలో అంగరంగ వైభవంగా జరిపారు. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ స్థానిక నేత మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఫౌండర్ జోగినపల్లి సంతోష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరితసేన, గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మసీద్ బండ ప్రభుత్వ పాఠశాలలో వృక్షార్చన కార్యక్రమంలో బాగంగా స్కూల్ విద్యార్థులతో కలిసి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు..వృక్షార్చన కార్యక్రమం



నిర్వహించిన అనంతరం స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు.అనంతరం శేరిలింగంపల్లి స్థానిక బీఆర్ఎస్ నేత రవి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఎం. అర్. వై ఫౌండేషన్ ను ఏర్పాటు చేసి దాని ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేయనున్నట్లు రవి యాదవ్ తెలిపారు. అనంతరం ఉద్యమ కారులను సత్కరించి కేసీఆర్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాలెండర్, డైరీ లు బి.ఆర్.ఎస్ పార్టీ తరుపున తయారు చేయించి అవి కార్యకర్తలకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయిబాబా, మాజీ బిసి కమిషన్ మెంబర్ కిషోర్ గౌడ్,గ్రీన్ ఇండియా చాలెంజ్ కో ఫౌండర్ రాఘవ, గోపరాజు శ్రీనివాస్ రావు, కలిదిండి రోజా, రమేష్ కురుమ, సుబ్బరాజు, రాములు, రవి కుమార్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, పావని గౌడ్, రామా దేవి, ఆశ మరోజ్, స్వరూప, సుజాత, నిరూప, దివ్య, అర్. అరుణ, అనిత రట్టి, నాగమణి, రాజమణి, శోభ, బి. పావని గౌడ్, సుజాత, సాయి నందన్ , అనిల్ యాదవ్, శివ యాదవ్, నర్సింహా రెడ్డి , ప్రవీణ్ యాదవ్, సతీష్ యాదవ్ , శ్రీశైలం యాదవ్, బుయ్య మలేష్ గౌడ్, నవీన్ గౌడ్, స్వామి ముదిరాజ్, శివాజీ, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కణబరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రాజంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలిం చారు. సోమవారం పదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులు చదువుతున్న తీరును ఆరా తీసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,వచ్చే వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తర్ణత సాధించాలని, శ్రద్ధ పెట్టి చదవాలని అన్నారు. టీచర్ చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని చెప్పారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత టీచర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం వంద శాతం సాధించేలా విద్యార్థులను తయారు చేయాలనీ సూచించారు. మాథ్స్ టీచరుగా కలెక్టర్ బోర్డుపై



స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి టీచర్లు కృషి చేస్తున్నారని హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు నిట్యుస్తకాలు, పెన్నులను కలెక్టర్ అందించి ఆల్ ద బెస్ట్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మండల విద్యా శాఖాధికారి పూర్ణచందర్, తహసీల్దార్ అనీల్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘువీర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### కొండ దేవయ్య రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు

### పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్దంగా 42 శాతం రాజకీయంగా రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు విద్యలో ఉపాధిలో 56 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈరోజు రాజన్న సిరిసిల్లా జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు బీసీ సాధికారిత సంఘం పక్షాన రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ తో పాటుగా పలువురు సంఘ నేతలు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు అంతే కాకుండా నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా పటిష్టవంతంగా సంపూర్ణంగా శాస్త్రీయంగా జరుగలేదని సర్వే తప్పుల తడకగా మారిందని అన్ని బీసీ కుల సంఘాలు మేధావులు సామాజిక వేత్తలు వ్యతిరేకించడంతో రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఈ నెల 16 నుండి 28 వరకు సర్వే చేపట్టుటకు నిర్ణయించినట్లు ప్రభుత్వం సర్వేకు విధించిన గడువు 12 రోజులు సరిపోదని, నెల రోజులకు గడువును పెంచాలని కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో రాష్ట్ర సంఘం గౌరవ అధ్యక్షులు



కొండ దేవయ్య,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్ లు పేర్కొన్నారు సమగ్ర కుటుంబ కులగణన రీ సర్వేలో డోర్ లాక్ వలన తప్పిన కుటుంబాలతో పాటు వలస వెళ్ళిన వారి కుటుంబాల వివరాలను రోడ్డు ప్రక్కన గుడిసెలో ఉంటున్న వారి వివరాలను సంచార జాతుల వారి వివరాలను సేకరించాలని కూడ కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గాజుల బాలయ్య జిల్లా బీసీ సాధికారిత సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జేతార జిల్లా బీసీ సాధికారిత సంఘం మహిళ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి ఆకారపు మహేష్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు నాగుజ్జీ శివరాం జిల్లా బీసీ సాధికారిత సంఘం ప్రధాన కార్యదర్శి మారం కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు చింతకుంట వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు బీసీ జిల్లా నేతలు ఎట్టము సాయికృష్ణ ఎంద్రాల నాగరాజు కైర పర్శరాం గాజుల మనోహర్ కొడిమ్యాల వేణు బత్తుల బుమేష్ దుమాల రవి ఇప్పపుల రవి సుక్కి శ్రీనివాస్ అన్నారపు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ప్రభుత్వ పాఠశాలల బడి పిల్లలకు నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిభిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో క్రింద జిల్లాలో ఇప్పటికే 3580 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఆయా పిల్లలకు మరోసారి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన కళ్ల జోళ్ళు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, టెక్రియాల్ కే.జి.బి.వి. పాఠశాల విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కామారెడ్డి లో 200 మంది, బాన్సువాడ ఏరియా ఆసుపత్రి లో 150 మంది విద్యార్థులకు కంటిపరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆసుపత్రిలోని సిబ్బంది, డాక్టర్ల హాజరు రిజిస్టర్ లను, బయో మెట్రిక్ అటెండెన్స్‌లను కలెక్టర్ పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని, విధులకు సకాలంలో హాజరై హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేయాలని తెలిపారు. అనంతరం మెన్స్ వార్డ్, డయాలసిస్



, ఐ.సి.యు., కంటి శస్త్ర చికిత్సల గదులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి ఆరోగ్యం ఎలా వుంది, ఎప్పుడు చేరారు, వైద్య సదుపాయాలు ఎలా వున్నాయి అని అడిగి తెలుసుకున్నారు. రోజువారీ చెత్తను మున్సిపల్ వాహనంలో తరలించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫరీదా బేగంను ఆదేశించారు. ఆసుపత్రిలో నీటి కోసం సంపును పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని, గార్బేజ్ నిల్వ లను ప్రతీ రోజు తీసుకవెల్లి విధంగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.చంద్ర శేఖర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.వెంకట్, ఆసుపత్రి డాక్టర్లు రాంసింగ్, యాదయ్య, పాల్గొన్నారు.

## రాజన్న భక్తుడికి ఫిట్స్.. ఆసుపత్రికి తరలించిన బీఆర్ఎస్ నాయకులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు ఫిట్స్ వచ్చి ఆలయ ప్రాంగణంలో పడిపోయాడు. మంచిర్యాల జిల్లా లక్షెటిపేట మండలం చెందిన లెంకల తిరుపతి అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులతో కలసి సోమవారం ఉదయం రాజన్న దర్శనానికి వచ్చాడు. ఈ క్రమంలో అతనికి ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు.అక్కడే మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లిస్తున్న బీఆర్ఎస్ నాయకులు మారం కుమార్ బిఆర్ఎస్ నాయకులు గమనించి కుటుంబ సభ్యుల సాయంతో హుటాహుటిన చికిత్స కోసం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆలయంలో నిత్యం ఇలాంటి ఏదో ఒక సంఘటన జరుగుతున్న అందుబాటులో ప్రథమ చికిత్స కేంద్రం అందుబాటులో లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి కనీసం భక్తులు రద్దీగా ఉండే రోజుల్లో ఆది సోమ శుక్రవారం



రోజులలో ప్రథమ చికిత్స ఆలయంలోనే చేసే విధంగా క్యాంపు ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధితులను అన్ని విధాల ఆదుకుంటాం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని సదాశివానగర్ మండలం భూంపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం సంగోజీవాడి శ్రీకాంత్, సంగోజీవాడి శేఖర్ నివాసపు గుడిసె దగ్ధమవగ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరలోనే ఇల్లు కూడా మంజూరు చేపిస్తానని భరోసా ఇవ్వడం జరిగింది.

## నేతి శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన అంజయ్య స్వామి

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ ఆర్యవైశ్య నాయకుడు లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్, ఇంటర్నే షనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్‌కు యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా సోమవారం నాడు ఆహ్వాన పత్రిక అందజేసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి మాట్లా



డుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అనగా 23 - 02 - 2025 రోజున నిర్వహించే వార్షికోత్సవ వేడుకలకు రావాల్సిందిగా నేతి శ్రీనివాస్‌కు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు, పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను వేములవాడ అర్బన్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రహారంలోని జోడాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు 10 సంవత్సరాలు తెలంగాణను పాలించి దేశం మొత్తం తెలంగాణ వైపే చూసే విధంగా చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య టిఆర్ఎస్ నాయకులు బాబు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ల అందజేత




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో సోమవారం రోజున గత కొన్ని రోజుల కిందట సెల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫోన్లను, సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి మొత్తం 6 మందికి ఒకేసారి వారి యొక్క సెల్ ఫోన్ లను అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐ చంద్రశేఖర్ రెడ్డి మరియు బాధితులు పాల్గొన్నారు.

# అబాకస్ అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో కృష్ణవేణి విద్యార్థి ప్రభంజనం

దేవరకొండ నీలగిరి వార్త



స్టార్ జీనియస్ సంస్థ వారు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన అబాకాస్ పోటీ పరీక్షల్లో దేవరకొండ పట్టణానికి చెందిన కృష్ణవేణి విద్యార్థి పి . ఆర్యన్ అబాకస్ గ్రేడ్ 2 లో అంతర్జాతీయ స్థాయిలో 5 నిమిషాల్లో 60 లెక్కలు సాధించి చాంపియన్ గా నిలిచాడని ,కృష్ణవేణి టాలెంట్. స్కూల్ కరస్పాండెంట్ రాజ్ కుమార్ రెడ్డి తెలిపారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్ రవీంద్రభారతి లో నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ బహుమతి ,క్యాష్ ప్రైజ్ ను అందించారని తెలిపారు. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో ఏకాగ్రత,సమస్య సాధన శక్తి ,క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. విద్యార్థిని ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్ లు అభినందించారు.

# ఘనంగా తెలంగాణ బాపు జన్మదినం

దేవరకొండ నీలగిరి వార్త



తెలంగాణ బాపు జన్మదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పట్టణానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు మాకం చంద్రమౌళి కేకు కోసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను కొట్లాడి తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. ఆయన జన్మదిన పురస్కరించుకొని పట్టణంలోని మొక్కలను నాటి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గందూరు లక్ష్మణ్ ,నజీర్, తదితరులు ఉన్నారు.

# హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా: జక్కుల వీరయ్య

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.



హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేస్తున్నట్లు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జక్కుల వీరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తన రాజీనామాను బార్ అసోసియేషన్ అధ్యక్షుల వారికి మరియు కమిటీకి లేఖ ద్వారా తెలియజేసినారు. తన రాజీనామాకు గల కారణాలను బయటకు చెప్పి అసోసియేషన్ పరువును తగ్గించదల్చుకోలేదని కానీ సమాజానికే దిక్సూచిగా ఉండవలసిన న్యాయవాదులు, (కమిటీ,) కనీసం లోపాలను, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించలేని పరిస్థితుల్లో ఉండటం ఇటు సమాజానికి అటు అసోసియేషన్కు మంచిది కాదు, కనీసం కమిటీలో మెంబర్లు కూడా కానీ న్యాయవాదులు మొత్తం కార్యకలాపాలు నిర్వహించటం ఇదేమిటని ప్రశ్నిస్తే అధ్యక్షులవారు మాకు చెప్పారని చెప్పటం చివరకు తీర్మానంలో కూడా అధ్యక్షులు లేదా ప్రధాన కార్యదర్శి సంతకం చేయవలసిన చోట వేరే వారితో చేయించడం, మీరు అంటే కమిటీ కీలుబొమ్మలుగా ఉండాలని పరోక్షంగా ఎద్దేవా చేస్తుంటే వారితో ప్రత్యక్ష గొడవకు దిగి న్యాయవాద వృత్తిని చిల్లర చేయదలుచుకోలేదు అలాగని మౌనంగా ఉండి నా వ్యక్తిత్వాన్ని చంపుకోలేను, మేము ఎన్నికై దాదాపు సంవత్సరం దాటిన కనీసం ఒక్క సమావేశం లేదు, మెంబర్షిప్ లేదు, కనీసం న్యాయవాదుల సమస్యలు వినే పరిస్థితి కూడా లేదు ఈ పరిస్థితుల్లో నేను ప్రధాన కార్యదర్శి గా ఉండి ఆ పదవికి అన్యాయం చేసే కంటే రాజీనామా చేయటమే మంచిదని భావించి రాజీనామా చేస్తున్నాను, ఈరోజు వరకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# మాకం చంద్రమౌళిని సన్మానించిన మాజీ వార్డ్ కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం సహాయ కార్యదర్శిగా ఇటీవల నూతనంగా ఎన్నికైన కాబడిన పద్మశాలి ముద్దుబిడ్డ మాకం చంద్రమౌళిని 18 వ, వార్డు మాజీ కౌన్సిలర్ వీరమోని అంజి గౌడ్ సోమవారం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంజి గౌడ్ మాట్లాడుతూ చంద్రమౌళి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటూ పద్మశాలి సంఘంలో సైతం పేరు ప్రఖ్యాతలను సంపాదించి పదవిని చేపట్టి పద్మశాలి సంఘానికి సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రజాసేవలో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేముల రాజు బొడ్డుపల్లి కృష్ణ, గందూరు లక్ష్మణ్ ,సత్తయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# బాడీ ఫ్రీజర్ బహుకరించిన డెక్కన్ సిమెంట్



నీలగిరి వార్త పాలకీడు

సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్, భవానిపురం సంస్థ యాజమాన్యం వారి సౌజన్యంతో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ యస్.నాగ మల్లేశ్వర రావ్ సోమవారం రోజున కొమటికుంట గ్రామ ప్రజల సౌకర్యార్థం సుమారు డెబ్బై వేల రూపాయల విలువ చేసే అధునాతన బాడి ఫ్రీజర్ బాక్సును కోమటికుంట గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీమతి నాగలక్ష్మి కి అంద చేసారు.ఈ సందర్భంగా కోమటి కుంట గ్రామ ప్రజలు డెక్కన్ సిమెంట్ యజమాన్యానికి, సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ నాగమల్లేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ 7వ డివిజన్ మహాసభ స్థానిక శ్రీ క్రాంతి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది.ఈ డివిజన్ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ గారు హాజరై ప్రసంగించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందుకు ఎన్నికల మేనిఫెస్టోలో విద్యార్థులకు ఇస్తానన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాష్ట్రంలో 8,350 కోట్లు పెండింగ్లో ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు చదువులు ఏ విధంగా ముందుకు పోతాయో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మరో విద్యా సంవత్సరం ముగిసిపోతున్నప్పటికీ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో నుండి బకాయిల ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇప్పటివరకు విడుదల చేయకుంటే ఇలా అని ప్రశ్నించారు. పై చదువులకు పోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ రాకుండా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వడం కుదరదని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని



హెచ్చరించారు. భారత విద్యార్థి పేడరేషన్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మహాసభలు ప్రారంభం అయ్యాయి. భవిష్యత్లో తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఖమ్మం జిల్లాలో జరగబోతున్నాయి. ఈ మహాసభల లో దేశంలో, రాష్ట్రంలో పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలపై సమగ్రంగా చర్చించి విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ రాష్ట్రంలో ఒక ఛాంపియన్ లాగా ఎస్ఎఫ్ఐ పోరాటం నిర్వహిస్తుందని హెచ్చరించారు. దేశంలో బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందని అన్నారు. దేశ బడ్జెట్లో విద్యారంగానికి 1, 28650 కోట్ల ఏ విధంగా సరిపోతాయో దేశ ప్రధాని సమాధానం చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. విద్యారంగంలోకి మతోన్మాద కాషాయకరణ భావజాలను తెప్పించడం కోసం బిజెపి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా సమరశీల పోరాటాలు నిర్వహించడానికి విద్యార్థులందరిని ఏకం చేసి పోరాటాలను ఉదృతం చేసి విద్యార్థులు ప్రధాన హక్కుల సాధనకై ఉద్యమిస్తామని సందర్భంగా తెలియజేయడం జరిగింది. నల్గొండ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 19, 20 తేదీలలో నిర్వహించడం జరుగుతుంది ఈ మహాసభల్లో నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యారంగా సమస్యలను అధ్యయనం చేసి దేవరకొండ డివిజన్ విద్యారంగ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్ కరాచరణ తయారు చేయడం కోసం ఈ మహాసభలు వేదిక కానున్నాయని అన్నారు. భవిష్యత్లో దేవరకొండ డివిజన్ వ్యాప్తంగా విద్యార్థులందరి బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపు నివ్వడం జరిగింది.

అనంతరం నూతన ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా జల్లెల ఇద్ది రాములు, బుడిగ వెంకటేష్ తో పాటు 17 మందిని ఏకగ్రీవంగా కమిటీని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ లక్ష్మణ్ నాయక్, దేవరకొండ డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులు జల్లెల ఇద్ది రాములు, బుడిగ వెంకటేష్, పొట్ల రాకేష్, కొండే పోగు నతానియల్, జై చరణ్, యోగి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో బి.ఆర్.ఎస్. పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను కలకోవ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ మాజీఅధ్యక్షులు సుంకరి శ్రీను ఇంటివద్ద కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బెల్లంకొండ చిన్న వెంకన్న గౌడ్, మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయారని, తిరిగి కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో అన్నిరంగాలలో వైఫల్యం చెందిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు.కాళేశ్వరం జలాలు విడుదల చేయక పోవడం వలన పంటలు ఎండిపోయి ప్రజలు కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో కోదాడ నియో



జకవర్గ మాజీ బీసీ సెల్ అధ్యక్షులు సుంకర శ్రీను,మాజీ సర్పంచ్ మండవ సత్యనారాయణ, బి.ఆర్.ఎస్.పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు మండవ వెంకన్న గౌడ్,మాజీవార్డ్ మెంబర్లు మునగలేటి వీరబాబు, బచ్చు శ్రీను,మాజీ కోఆప్షన్ సభ్యులు పనస వీరయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షులు తొండల లింగయ్య, మునగలేటి నాగయ్య,పాతకోట్ల వెంకన్న,మొక్క బోస్, కుక్కడుపు సైదులు,సురభి రామచంద్రయ్య, మునలేటి నవీన్, బీ.ఆర్.ఎస్ మహిళానాయకురాలు సుంకర వాణి, తొండల నరేష్, మండవ నవీన్,మండవ ప్రవీణ్, సిర్ర, సైదులు ,పనస శ్రీను,కలపాల సైదులు, పాల్గొన్నారు.

# జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి: కంబాలపల్లి ఆనంద్

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తానన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని, భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలం చిన్న అడిశర్లపల్లి గ్రామంలో ఇంటింటికి సంగం సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొంటూ వ్యవసాయ కార్మికుల స్థితిగతులను తెలుసుకోవడానికి ఇంటింటికి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన చెట్లు, పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం



లేదని మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే తీర్చాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ కనీస కూలి రోజుకు 800 రూపాయలు ఇవ్వాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య, కూలీలు కూర ఈదమ్మ, కే.లక్ష్మయ్య, కడారి నారయ్య, సి ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు బాంధవుడు మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17



మునగాల:తెలంగాణరాష్ట్ర సాధకుడు,రాష్ట్ర జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం బిఆర్ఎస్ పార్టీ మునగాల మండల అధ్యక్షులు తోగరు రమేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుంకర అజయ్ కుమార్ పాల్గొని కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో సంబరాలు నిర్వహించారు. పలువురు మా ట్లాడుతూ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించారని తెలిపారు. మండలంలోని గ్రామీణ ప్రాంతా లను అభివృద్ధి చేసి. అన్ని వర్గాలకు సామాన్యాయం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. భగవం తుడు, ప్రజల ఆశీర్వాదం తో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత నాయకులు, కార్యకర్తలు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.ఈజన్మదిన వేడుకలలో పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, తోగరు సీతారాములు, రామిరెడ్డి, మాజీజడ్పిటిసి కోలఉపేందర్, మాజీ మండల అధ్యక్షులు కోదాటి అరుణ ప్రదీప్, మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, మునగాల టౌన్ అధ్యక్షులు ఉడుం కృష్ణ,ఎల్.పి.రామయ్య,గడ్డం లింగయ్య, శేఖర్ రెడ్డి, కార్మిక విభాగనాయకులు కోల ఆంజనేయులు, సైదా,బెల్లంకొండ చిన్న వెంకన్న, సురగాని రాంబాబు గౌడ్, మునగలేటి వీరబాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "కులగణన, ఎస్సీ వర్గీకరణలో మంత్రి ఉత్తమ్ పాత్ర కీలకం"

## మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 17

మునగాల:కుల గణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టి తీర్మానం చేయడం కాంగ్రెస్ మార్క్ విజయమన్నారు. దీనికి సహకరించిన కులగణన కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ,మునగాల మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, అభినందనలు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసోపేతమైందని అభివర్ణించారు. కాంగ్రెస్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి పాత్ర కీలకమన్నారు,అంతేకాకుండా కృష్ణ జలాల నికర వాటా కోసం ఉత్తంకుమార్ రెడ్డి , అలుపెరిగిన పోరాటం చేస్తున్నారని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా



కోసం నిరంతరం కృషి చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేస్తున్న సేవ నిజంగా అభినం దనీయమన్నారు. రాష్ట్ర బాధ్యతలతో పాటు కోదాడ, హుజూర్నగర్, అభివృద్ధికై కోట్ల రూపాయల నిధులను కేటా యిస్తూ రెండు నియో జకవర్గాలను అభి వృద్ధి పదంలోకి తీసుకు వెళ్తున్నారని పేర్కొన్నారు. భవి ష్యత్తులో మరింత నిధులను కేటాయించి రెండు నియోజకవర్గాలను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతారని వారి సారథ్యంలో పనిచేస్తున్నందుకు గర్వంగా ఉందనీ సాయి అన్నారు.

# టీచర్స్ కాలనీలో ఆర్చి ప్రారంభోత్సవం



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్.

హుజూర్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ప్రజల భాగస్వామ్యం తో నాలుగున్నర లక్షలతో నిర్మించిన ఆర్చిని సోమవారం ప్రారంభించారు. కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తాటి ప్రభాకర్ రెడ్డి పలువురు కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా ప్రారంభించారు. టీచర్స్ కాలనీకి అన్ని రకాల మౌలిక అవసరాలు తీర్చడానికి కమిటీ తీవ్రంగా కృషి చేస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు తాటి ప్రభాకర్ రెడ్డి, ఎం ఎస్ ఎన్ రాజులు తెలిపారు. ఆర్చి నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తితోనే కాలనీలో సుమారు పది లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కూడా వెంటనే శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సరస్వతీ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు సోమా లక్ష్మమ్మ, కాలనీ పెద్దలు మంత్రి ప్రగడ అప్పారావు, ఎన్ శంకర్ గౌడ్, బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, జిల్లా పోలీస్ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, గడ్డం వెంకటేశ్వర్లు, ధర్మారావు, చిట్యాల అనంతరెడ్డి, చంద్రమౌళి ,కర్ణ శీను, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



నీలగిరి వార్త పాలకీడు

సూర్య పేట జిల్లా పాలక వీడు మండలం లో సోమవారం రోజున తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి, తెలంగాణా ఉద్యమ నేత కె సి ఆర్ 71వ జన్మదినం సందర్భంగా బి ఆర్ యస్ శ్రేణులు మండల కేంద్రం లో మండల పార్టీ అధ్యక్షుడు కిష్ట పాటి అంజిరెడ్డి అధ్యక్షతన కేక్ కట్ చేసి కె సి ఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ..జన నేత కె సి ఆర్ నిండు నూరేళ్లు ఆయుధారోగ్యాంగా ఉండాలని కోరుకుంటూ...14సంవత్సరాలు తెలంగాణ ఉద్యమాన్ని నడిపి, అన్ని రాజకీయ పార్టీల ఒప్పించి తెలంగాణ సాధించి, 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల మనసు చురగొన్న కె సి ఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తా అని రేవంత్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉన్నదని, పరిపాలన చేతగాక, ప్రజలను అనేకయిబ్బందులకు గురిచేస్తు, సంవత్సరం కాకముందే ప్రజల లో వ్యతిరేకత చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైన పెరిపాలన పై ద్రుష్టి పెట్టి ఎన్నికల్లో ప్రజలకు చేసిన వాగ్దానాలు జరిగేలా చూడాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మాజీ చైర్మన్ లు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, పలు గ్రామ శాఖ అధ్యక్షులు, మైనారిటీ నాయకులు, యస్ టీ సెల్ నాయకులు,బి సి సెల్ నాయకులు, యస్ సి సెల్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనటం జరిగినది.

# కేసీఆర్ ఆనవాళ్ళు చెరిపిస్తే చెరిగేవి కావు

## మినీ ట్యాంక్ బండ్ పై కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణలో కారణజన్ముడు కేసీఆర్ ఆనవాళ్ళు చెరిపెస్తే చెరిగేవి కావని చావు అంచులకు వెళ్ళి తెలంగాణ సాధించి, సాధించిన తెలంగాణాను దేశానికి ఆదర్శం చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లను ప్రజలే గుర్తు చేసుకుంటున్నారని మళ్ళీ కేసీఆర్ రావాలంటున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి ప్రకాష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ పై కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రజలందరి ఆశీస్సులతో కేసీఆర్ పది కాలాల పాటు ఆయురారోగ్యాలతో చల్లగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ నాయకులు మడిపల్లి విక్రమ్, బత్తుల రమేష్, బూర బాలసైదులు, మొహినొద్దీన్, షకీల్, చిప్పలపల్లి చిరంజీవి, బావుసింగ్, గాలి సాయి, నిమ్మనగోటి వెంకన్న తదితరులు ఉన్నారు.

# అష్టలక్ష్మి యాగం పోస్టర్ ఆవిష్కరించిన గుండాల ఎంపీటీసీ, సర్పంచ్ ఆదినారాయణ

### గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

మార్చి 12వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఎటపాక మండలం గుండాల ఎంపీటీసీ పరిధిలో గల పాత గుండాల గ్రామంలో 23న అష్టలక్ష్మి యాగం కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధ ఆదినారాయణ, స్థానిక రామాలయం ఆవరణలో పోస్టర్ ను ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ, లోక కళ్యాణం కోసం చేసే ఈ బృహత్తరమైనటువంటి కార్యక్రమంలో, మహిళలు, పిల్లలు, జంటలు,జంటలుగా కుటుంబ సమేతంగా వచ్చి, అష్టలక్ష్మి యాగం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు కూడా పాల్గొని అష్టలక్ష్మి అనుగ్రహాన్ని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, అష్టలక్ష్మి పీఠం వ్యవస్థాపక చార్యులు శ్రీ పీతాంబరం రఘునాథ చారి స్వామీజీ, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్, బుద్ధా ఆదినారాయణ, నక్క భాస్కరరావు రిటైర్డ్ ( డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ) కుందూరు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, అన్నెం ఏడుకొండల రెడ్డి, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, దుద్దుకూరి శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, మద్దినేని శేఖర్ బాబు, పుట్టి వెంకటేశ్వరరావు, మరియు, పురుషోత్తపట్నంలో ఉన్న మహిళలు, ముదునూరి జగన్నాథ రాజ్, రాజేందర్, భద్రాచలంలోని శాంతినగర్ లో గల, అష్టలక్ష్మి వైభవ దీపిక నుంచి మహిళలు పాల్గొన్నారు.

# బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలి.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 17:

బ్యాంకుల ద్వారా ప్రజలు ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముస్తఫానగర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ రంగ బ్యాంకు నూతన బ్రాంచ్ మన ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషకరమైన అంశమని అన్నారు. సమాజంలో ధరలు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరల ప్రకారం బ్యాంకులలో డబ్బులు జమ చేసినప్పుడు విలువ తగ్గకుండా వడ్డీ అందుతుందని అన్నారు. నూతన వ్యాపారాలు ప్రారంభించడం, పై చదువులు చదవడం, ఇంటి నిర్మాణాలకు బ్యాంకులు రుణాలు అందించడం ద్వారా మన అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ తెలిపారు. ఆరు నెలల పాటు తాను కూడా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో పనిచేయడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. సామాన్య ప్రజల కోసం ప్రభుత్వ రంగ బ్యాంకులు పని చేస్తాయని అన్నారు. వీధి వ్యాపారులు, స్వశక్తి మహిళా సంఘాల సభ్యులు, చిన్న, సన్న కారు రైతులకు రుణాలు అందించడం ద్వారా వారి జీవితాలలో మార్పు తీసుకుని వస్తాయని అన్నారు. బ్యాంకు మేనేజర్ గదిలోకి ప్రతి కస్టమర్ కు అనుమతి ఉండాలని, పేదలను కష్టాల నుంచి బయటకు తీసుకువచ్చేందుకు బ్యాంకులు ఉపయోగపడాలని, మహిళలకు డబ్బు అంటే భయం పోవాలని, బ్యాంకింగ్ లావాదేవీలు, వడ్డీ రేటు, ఈఎంఐ లపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ 25 మంది లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ కింద 22 లక్షల 50 వేలు, ప్రధానమంత్రి ఉపాధి కల్పన క్రింద 11 మంది లబ్ధిదారులకు కోటి 75 లక్షలు, 124 స్వ శక్తి సంఘాల మహిళలకు 21 కోట్ల 56 లక్షల 50 వేల బ్యాంకు లింకేజ్ రుణాల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఏ. హనుమంత రెడ్డి, ఏజిఎం లు టి. సర్వేష్, ఎన్. సుధాకర్ రావు, చీఫ్ మేనేజర్ ఆర్. రాజా ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ షేక్ సల్మా పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఖురాన్‌ను ప్రేమించండి..! మహ్మద్ అబ్దుల్ ఖవీ



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి, 17 :

పవిత్ర గ్రంథం ఖురాన్ ను ప్రతి ముస్లిం కుటుంబం ప్రేమించాలని ప్రముఖ ఇస్లాం ధార్మిక పండితులు మహ్మద్ అబ్దుల్ ఖవీ అన్నారు. ఖురాన్ ను చదవడం, నేర్చుకోవడం ద్వారా ప్రతి వ్యక్తి ఇహ పరలోక సాఫల్యం పొందుతాడని, ఎదుటి వారికి ఆదర్శంగా నిలబడతాడని ఆయన పేర్కొన్నారు. నగరంలోని గొల్లగూడెంలో గల తాలీముల్ ఇస్లాం మదర్సా వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సభలో అబ్దుల్ ఖవీ ప్రధానోపన్యాసం చేశారు. ఇంత కాలం చెడు వ్యసనాలకు అలవాటు పడి సంప్రదాయాలను నిర్లక్ష్యం చేసిన, ప్రతి వ్యక్తి తన జీవిత చరమాంకాన్ని గుర్తెరిగి ఇకపై ఇస్లాం సూచించిన పద్ధతుల ప్రకారం జీవించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రేపటి తరం పిల్లలకు ఇస్లాం విద్యతో పాటు ఇంగ్లీషు మీడియం పాంత్యాంశాలను బోధించే.. ఇటువంటి మదర్సాలను ప్రోత్సాహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. దురదృష్టవశాత్తు పాలకుల కన్ను వక్ఫ్ ఆస్తులపై పడిందని, వాటిని కాజేయడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. అందుకే మొన్నటికి మొన్న పార్లమెంట్లో వక్ఫ్ బిల్లును ప్రవేశపెట్టి, ఆమోదింపజేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఏ ఉద్దేశంతో తమ ఆస్తులను వక్ఫ్ చేశారో.. ఇకపై ఆ లక్ష్యం నెరవేరే స్థితి కనిపించడం లేదని వాపోయారు. తాలీముల్ ఇస్లాం మదర్సాను నిలబెట్టేందుకు కృషి సల్పుతున్న ప్రతి ఒక్కరి త్యాగం వృథా కాదని, కచ్చితంగా తగిన ప్రతిఫలం లభిస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు.. వరకట్న దురాచారంపైన, ఇస్లామిక్ విద్యాసంస్థల ప్రాముఖ్యత పై రూపొందించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మదర్సాలో ఖురాన్ కంఠస్థం చేసిన 12 మంది విద్యార్థులకు సపర్టిఫికెట్లు అందజేశారు. ఈ సభలో తెలుగు ఆధ్యాత్మిక ప్రసంగ కర్త ముఫ్తీ సులేమాన్ అజ్మల్, మౌలానా సయిద్ అహ్మద్ ఖాస్మీ, మౌలానా ముఫ్తీ మహ్మద్ జలాలుద్దీన్, నగరానికి చెందిన పలువురు ఉలేమాలు, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

### ముఖ్య అతిథులుగా పాల్గొన్న నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తొలుత అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ జరిగింది. అనంతరం అభయాంజనేయ స్వామి పార్కులో వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు..

శాంతినగర్ కాలనీలో ఉన్నటువంటి బ్రెష్ వికలాంగుల పాఠశాలలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అనేది ఉన్నంతకాలం కేసీఆర్ అని పేరు ఉంటుందని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సంక్షేమ రాష్ట్రంగా అభివృద్ధి పథంలో తెలంగాణ దూసుకుపోయిందని నేటి రేవంత్ రెడ్డి పాలనకి కెసిఆర్ పాలనకు తేడా స్పష్టంగా అర్థం అవుతుందని ప్రజలు మరో సారి కెసిఆర్‌ని ముఖ్యమంత్రి చేయడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, రామకృష్ణ, లంకపల్లి విశ్వనాథ్, కోలా రాజు,గుంజా ఏడుకొం డలు, కాపుల సూరిబాబు, తూతీగ ప్రకాష్ అంబటికర్ర కృష్ణ, హరి తసేన నియోజకవర్గ నాయకులు కీసర యువరాజు, మైనారిటీ నాయకులు అబ్దుల్ ఖాదర్, యువజన నాయకులు బద్ది బాబి మురలా డానియల్ ప్రదీప్, కొలిపాక శివ, చిట్టిమల్ల అనిల్, రావూరి రవికిరణ్, గఫూర్, ప్రసాద్, అప్పా రావు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, ప్రసాద్, రాఘవ, మహిళా నాయకురాలు కావూరి సీతా మహాలక్ష్మి, పూజల లక్ష్మీ, ప్రియాంక, స్రవంతి, రాణి పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోఫిబ్రవరి -17:



ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధించి వచ్చిన అర్జీలను పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా అర్జీలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఖమ్మంలోని గ్లోరీ జీసస్ సోషల్ సర్వీస్ సొసైటీ వర్క్ అసోసియేషన్ డైరెక్టర్ డి. గంగయ్య తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రభుత్వ ఆధీనంలో నిరుపయోగంగా ఖాళీగా ఉన్న భవనాన్ని కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బోనకల్ మండలం రావినూతల గ్రామానికి చెందిన ఎం. సీత పేదరికంలో ఉన్న తనను ఖమ్మం దగ్గరలో ఉన్న బీసీ గురుకులంలో స్వీపర్ పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిబిసిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలోని బి. విజయ, బచ్చోడు గ్రామ ప్రాథమిక పాఠశాలలో 7.5 లక్షలు ఖర్చుచేసి టాయిలెట్ల రిపేర్లు, కరెంట్ నీటి వసతి కోసం పనులు చేశామని, తమకు అడ్వాన్స్ 25 వేలు మినహా ఏ బిల్లు రాలేదని, తమకు త్వరగా బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ప్రత్యేకత చాటే విధంగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి -17:

మహిళా మార్ట్ ప్రత్యేకత చాటి చెప్పే విధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, సీక్వెల్ రోడ్డులో మహిళా మార్ట్ ఏర్పాటు చేయు భవనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పరిశీలించి చేయవలసిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళా మార్ట్ ముందు పార్కింగ్ ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ, స్లైడింగ్ గేట్ ఏర్పాటుచేయాలని, మహిళా మార్ట్ కు ఆకర్షణీయంగా పెయింటింగ్ వేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొదటిసారిగా మహిళల చేత రిటైల్స్ స్పేస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్ విజయవంతంగా లాంచ్ అయిన తర్వాత ఖమ్మం నగరంలో మరి కొన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. మహిళా మార్ట్‌లో స్వశక్తి మహిళా సంఘాలచే తయారుచేసిన పదార్థాలు, వస్తువులు విక్రయించడం జరుగుతుందని, ఉత్పత్తుల వివరాలు, తయారీ విధానం, అమ్మే మహిళ స్టోరీనీ డాక్యుమెంట్ చేస్తూ ప్రదర్శించాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా చూడాలని, ప్రైవేట్ షాపింగ్ మాల్స్ లో అనుసరిస్తున్న మోడల్ లను పరిశీలించి మహిళ మార్ట్ ప్రత్యేకతగా ఉండేలా తయారు చేయాలని, ఖమ్మం జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల ద్వారా తయారు చేయబడే వస్తువులకు మంచి మార్కెటింగ్ మన మహిళా మార్ట్ ద్వారా అందించి అధిక ఆదాయం సంపాదించేలా చూడాలని అన్నారు. మార్చి మొదటి వారంలోగా మహిళా మార్ట్ గ్రౌండ్ అయ్యే విధంగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ కేసీఆర్ పుట్టినరోజు వేడుకలకు హాజరు






ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 17

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, మహమూద్ అలీ,వీ.శ్రీనివాస్ గౌడ్, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నాయ కుడు సిరికొండ మధుసూదనా చారిలతో కలిసి పాల్గొన్నారు.మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు.అంతకుముందు ఎంపీ రవిచంద్ర బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పలువురు ప్రముఖులతో కలిసి తెలంగాణ తల్లి, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు.ఈ వేడుకల సందర్భంగా తెలంగాణ భవన్, దాని పరిసరాలు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ గారు హ్యాపీ బర్త్ డే, హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్"అనే హోరెత్తింది.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,సత్యవతి రాథోడ్,నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖరరెడ్డి,బాల్క సుమన్,మాలోతు కవిత, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, పార్టీ ప్రముఖులు దేవీప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్,రాకేష్ కుమార్, ఉపేంద్రాచారిలతో పాటు పలువురు నాయకులు, పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 17

మండల కేంద్రమైన ముదిగొండలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో కెసిఆర్ 71వ జన్మదిన వేడుకలు పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నాయకులకు స్వీట్లు పంచారు జై కేసీఆర్ కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి గడ్డం వెంకట్ జిల్లా నాయకులు బంకా మల్లయ్య సీనియర్ నాయకులు పోట్ల వెంకటప్రసాద్ మండల నాయకులు పచ్చ సీతారామయ్య కోటి అనంత రాములు కోడె బాబు మందరపు ఎర్ర ఎంకన్న ఎస్కే కాజా కొమ్మురీ రమేష్ పడిశాల భద్రయ్య కృష్ణారెడ్డి షేక్ లాలు కనగాల వెంకటేశ్వర్లు తదితర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి చెక్కు అందజేత



ముదిగొండ నీలగిరి వార్త ఫిబ్రవరి 17.

వనంవారి కృష్టపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్స్ మేరకు ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి కృషితో తీగల దేవేందర్ చేతుల మీదుగా కళ్యాణి లక్ష్మి చెక్కును కర్లపూడి మాధురి కుటుంబానికి అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పనితీ ఇందిరమ్మ, కర్లపూడి శ్రీను, షేక్ కాసిం,షేక్ జమాల్,పనితి రాజేష్ పాల్గొన్నారు.

# ప్రజల ఆదరాభిమానంతో 10 సంవత్సరాల పూర్తి

### ది స్వయంవరం షాపింగ్

### కేక్ కట్ చేసి వేడుకలు పాల్గొన్న కాసం బ్రదర్స్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలుగు రాష్ట్రాల్లో ప్రప్రథమంగా ది స్వయంవార్ షాపింగ్ మాల్ 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వరంగల్ నక్కలగుట్ట బ్రాంచ్లో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఓం నమశ్శివాయ బ్రదర్స్ మాట్లాడుతూ... ఈ స్టోర్స్ ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 85 బ్రాంచ్ లు 47 నగరాల్లో విస్తరించాయని తెలిపారు. ఈ స్వయంవరం షాపింగ్ మాల్ లో పేద మధ్యతరగతి కుటుంబాలకు వివాహది శుభాకార్యలకు, పిల్లలకు, యువకులకు పెద్ద వాళ్లకు అందరికి అందుబాటులో రంగురంగుల దుస్తులు అందుబాటులో అందిస్తూ ప్రజల ఆధారాభిమానాలు పొందుతుందని అన్నారు. అందరికీ సరసమైన ధరలకు షేర్వాణి ఇండో వెస్టన్ జోదపూరి, బ్లాజర్స్, సెమీ ఇండో వెస్టన్, కుర్తా, పైజమా, మోడీ సెట్ , పట్టు పంచె, పగిడి మోజీడీ, టై పెర్ఫ్యూమ్స్,దుపట్టా ,లెనిన్ కుర్తాస్, షర్ట్స్ ప్రత్యేకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కాసం మల్లికార్జున్, కాసం నమశ్శివాయ, టైం కేదారినాథ్,కాసం శివ ప్రసాద్ , పి యన్ మూర్తి ,పుల్లూరు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# కేసీఆర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ ని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# ఘనంగా కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

తెలంగాణ జాతిపిత, తెలంగాణ ఉద్యమనేత, తెలంగాణ రాష్ట్ర సాధకుడు, రైతు బాంధవుడు, బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదినం సందర్భంగా కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గంప గోవర్ధన్ కార్యాలయం ఆవరణలో గంప గోవర్ధన్ చేతుల మీదగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో మొక్కలు నాటి, కేక్ కట్ చేసిన అనంతరం కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ జన్మదిన వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి పేద ప్రజలకు అండగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



భిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చేందిన నరహరి భార్య పద్మ అనారోగ్యంతో బాధపడుతూ అపరేషన్ చేయవలసిందని చెప్పగానే వాళ్ల కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున కాంగ్రెస్ నాయకులను సంప్రదించగా వెంటనే నాయకులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి విషయం చెప్పడంతో షబ్బీర్ అలీ వెంటనే స్పందించి నిమ్స్ హాస్పిటల్ డాక్టర్‌తో మాట్లాడి నరహరి భార్య పద్మకి ప్రభుత్వం తరపు నుండి చికిత్స నిమిత్తం2,50,000/-రూపాయల ఎల్.ఓ.సి ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కి నరహరి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కులగణన రీ సర్వే నిర్వహించాలి

**మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 17

ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే ను రీ సర్వే చేయాలని అసంఘం రాష్ట్ర పిలుపు మేరకు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆకుల గాంధీ మాట్లాడుతూ... ప్రభుత్వం మున్నూరుకాపు జనాభా ను తక్కువ శాతంగా చూపించడం పట్ల మున్నూరుకాపు జనాభా ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని అసహనం వ్యక్తం చేశారు.42 శాతంగా ఉన్న మున్నూరుకాపు జనాభాను మూడున్నర శాతంగా చూపంచడం తో మాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కుల జనాభా ను తక్కువగా చూపించడంతో మాకు రాజకీయంగా, విద్య, రిజర్వేషన్ పరంగా వచ్చే సంక్షేమ ఫలాలు మాకు దూరం కానున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే కులగణన సర్వేను రీ సర్వే చేయించి మున్నూరుకాపు జనాభాకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా ఆత్మగౌరవాన్ని కాపాడాలని కలెక్టర్ ను కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,సీనియర్ నాయకులు గూడపనేని నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్లకు శుభాకాంక్షలు



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 17

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త :




గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒక ఉపాధ్యాయుని కీచక పర్వం వెలుగు చూసింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సాంఘిక శాస్త్రం బోధించే రమేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినితో అసభ్యకరంగా మాట్లాడుతూ, అసభ్యకర చేష్టలు చేస్తూ, సబ్జెక్టుకి సంబంధించిన సందేహాలు ఉంటే ఫోన్ లో చెప్తానని చెప్పి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ తీసుకోని ఆ ఫోన్ కి అసభ్యకరంగా వాట్సాప్ మెసేజ్ చేయగా ఆ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో వారు పోలీసులకు పిర్యాదు చేశారు. సదరు ఉపాధ్యాయుడు సదాశివ నగర్ మండలం ఉత్నూర్ గ్రామానికి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. 2024 డిఎస్సీలో ఉద్యోగం పొంది గత నాలుగు నెలల క్రితమే గాంధారి పాఠశాలలో మొదటి పోస్టింగ్ పొందాడు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి అతడి వ్యవహారశైలి కొంచెం తేడాగా ఉండేదని పాఠశాలలో పనిచేసే కొంతమంది విద్యార్థులు, ఉపాధ్యాయులే చెప్పడం గమనార్హం. గౌరవ ప్రదమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలా చేయడం ఏంటని అందరూ విమర్శించారు. అనంతరం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త, సూర్యాపేట:-




సూర్యాపేట నియోజకవర్గం బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలను సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజ్, ఎస్పి కార్యాలయం, బిఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్‌లను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతూ నూతనంగా సూర్యాపేట జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజ్, ఎస్పి కార్యాలయం నిర్మాణం చేసిన మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలకు ధన్యవాదములు తెలిపారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో విసిగిపోయారని, తిరిగి కెసిఆర్ పాలన రావాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవత్సరం పాలనలో అన్నిరంగాలలో వైఫల్యం చెందిందని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడం లేదని అన్నారు. కాళేశ్వరం జలాలు విడుదల చేయక పోవడం వలన పంటలు ఎండిపోయి ప్రజలు కష్టాలు పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు, ప్రభాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, జీడి భిక్షం, సవరాల సత్యనారాయణ, బూర బాలసైదులు, పుట్ట కిషోర్, నెమ్మది భిక్షం, గండూరి క్రపాకర్, కక్కిరేణి నాగయ్య, మడిపల్లి విక్రమ్, బత్తుల రమేష్, రేణుబాబు,కీసర వేణుగోపాల్ రెడ్డి, సునీల్ రెడ్డి, పూర్ణ శశికాంత్, రఫి, మహిళా నాయకులు కళ్లెపల్లి మహేశ్వరి, కరుణశ్రీ, కనుకు రేణుక తదితరులు పాల్గొన్నారు.

# భక్తులు, ప్రజలకి అన్ని సదుపాయలు కల్పించాలి

**అధికారులకు దిశానిర్దేశ్యం చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్.**

**కుటుంబ సమేతంగా పెద్దగట్టు శ్రీ లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న కలెక్టర్**



నీలగిరి వార్త, సూర్యాపేట:-

దురాజ్ పల్లి శ్రీ లింగమంతుల స్వామి జాతరలో రెండవ రోజు చౌడమ్మకి భోనాలు సమర్పణలో భాగంగా పెద్దగట్టు దేవాలయంను ఉదయం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, యాదవ పూజర్లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

తదుపరి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు నిబద్ధతతో మొక్కులు చెల్లించే భక్తులకి, వచ్చే ప్రజలకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తుల రద్దీ పెరుగుతున్నందున దేవాలయం వద్ద క్యూ లైన్, మెట్ల ద్వారా వచ్చే భక్తులకి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గుట్ట పైన, క్రింద పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అలాగే భక్తులకి త్రాగునీరు, విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని సూచించారు. జాతర లో అధికారులు అందరు సమన్వయంతో తమకి కేటాయించిన సెక్టారులలో పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ వేణు మాధవరావు, తహసీల్దార్ లు శ్యామ్ సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ప్రత్యేక అధికారులు, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓ లింగా... ఓ లింగా..!

**గొల్ల గట్టు జాతరకు కదిలిన భక్తులు..**

**ప్రసిద్ధికెక్కిన గొల్లగట్టు జాతర..**

**భక్తులచే పూజలు అందుకున్న లింగన్న..**

**బిసి ఉద్యమ నాయకుడు వట్టే జానయ్యయాదవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..**

**లింగన్నను దర్శించుకున్న ముగ్గురు మొనగాళ్లు..**

**ఆంధ్ర బొబ్బిలి బోడె రామచందర్ యాదవ్..**

**బీసీల బాంధవుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న..**

**చిన్న శ్రీశైలం యాదవ్..**

**ఐదు రోజులపాటు కొనసాగనున్న జాతర..**

మునగాల ప్రతినిధి: (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఫిబ్రవరి 17

సూర్యాపేట జిల్లాలోని శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర అట్టహాసంగా ప్రారంభమై లింగన్న గట్టుపై దేవర పెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి జాతర జన సముద్రం అయింది. ఓ లింగా.. ఓ లింగా నామ స్మరణం తో గొల్ల గట్టు మారుమోగింది. సోమవారం గాంధీనగర్ ముద్దుబిడ్డ బీసీ నాయకుడు వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో భక్త జనం బేరీలతో ర్యాలీ నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ముఖ్య అతిథులుగా బీసీ నాయకులు ఆంధ్ర బొబ్బిలి బోడె రామచందర్ యాదవ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, చిన్న శ్రీశైలం లకు బీసీల యువజన సంఘాల మహిళలు హారతులు ఇచ్చి యాదవుల సంప్రదాయ నాట్యాలతో స్వాగతం పలికారు. అనంతరం లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



**రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద జాతర..**

తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా సూర్యాపేట జిల్లా శ్రీ లింగమంతుల స్వామి(గొల్ల గట్టు) జాతర. కేసారం గ్రామం నుండి దేవర పెట్టే గుట్టపై చేరటంతో స్వామి వారి దర్శనం కొరకు భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. గొల్ల గట్టు జాతర ఈనెల 16 నుండి ప్రారంభమై 20వ తేదీ వరకు ఐదు రోజులపాటు కొనసాగనుంది.

# ఆన్లైన్ బెట్టింగ్‌కి మరో యువకుడు ఆత్మహత్య

**రూ. కోటి 30 లక్షలు పోగొట్టుకున్న యువకుడు..**

**ఆత్మహత్య చేసుకున్న కామారెడ్డికి చెందిన యువకుడు.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి జిల్లాలో రోజురోజుకు ఆన్లైన్ బెట్టింగ్ మోసాలు పెరుగుతున్నాయి. ఆన్లైన్ బెట్టింగ్ కు మరో యువకుడు బలయ్యాడు పట్టణంలోని దేవునిపల్లి కి చెందిన చాకలి చింటూ(27) ఆన్లైన్ బెట్టింగ్‌లో రూ.కోటి 30 లక్షలు పోగొట్టుకున్నాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన చింటూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పెద్దగట్టు జాతర సరళిని పరిశీలించిన ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ఆదివారం నుండి నుండి జరుగుతున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర సరళిని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ పోలీస్ కంట్రోల్ రూం లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుండి పరిశీలించారు. అనంతరం గుట్టు చుట్టూ భద్రత చర్యలను తనిఖీ చేశారు, పోలీసు బందోబస్తు ము పరిశీలించారు. పెద్దగట్టు పై దేవస్థానం వద్ద బందోబస్తు పరిశీలించారు. ఎగ్జిబిషన్ రోడ్డు, కోనేరు, విఐపి మార్గం, హైవే పై వాహనాల శ్రేణి, తూర్పు మెట్లు వద్ద బందోబస్తు, భద్రత చర్యలు తనిఖీ చేశారు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎస్పి వెంట అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఎఆర్ అధనపు ఎస్పి జనార్దన్ రెడ్డి, డిఎస్పి రవి, శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ఎస్ ఐ లు , సిబ్బంది ఉన్నారు.

# ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతర పెట్టింది పేరు

**- ఆధ్యాత్మిక వారసత్వానికి పెద్దగట్టు జాతం పెట్టింది పేరు**

**- తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక**

**- సమ్మక్క-సారక్క తరువాత అంతటి ప్రాశస్త్యం కలిగిన జాతర**

**- చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత**

**- 30 లక్షలకు పై చిలుకు భక్తులు హాజరు**

**- ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి**

**-దురాజ్ పల్లి జాతరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు పెద్దగట్టు జాతర ప్రతీక అని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణా రాష్ట్రంలో సమ్మక్క-సారక్క తరువాత దూరాజపలి పెద్దగట్టు జాతర అంతటి ప్రాశస్త్యం కలిగిందన్నారు.చారిత్రాత్మక సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సూర్యపేట జిల్లా చివ్వేంల మండలం పెద్దగట్టు మీద జరుగుతున్న లింగమంతుల జాతరను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఉదయం దర్శించుకున్నారు. ఆలయ కమిటీ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఆలయప్రాంగణంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భక్తులతో కలిసి భేరి మ్రోగించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెంట రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నరసయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ16 వ శతాబ్దంలో మొదలైన ఈ జాతర పురాతన సంస్కృతి,సంప్రదాయాలను ప్రతిబింబింప చేస్తుందన్నారు.

ఈ సందర్భంగా తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సహాయం, భద్రతా ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. భక్తుల రాకపోకలతో పాటు వారి అవసరాల కోసం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టడంతో పాటు తాత్కాలిక ఆశ్రయ కేంద్రాలు, వైద్య శిబిరాలు, క్యూ నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. లక్షలాది భక్తులు జాతరకు వస్తారని, వారికి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు

వాహనాల రద్దీతో ట్రాఫిక్ అంతరాయం కలుగ కుండా ఉండేందుకు గాను హైదరాబాదు-విజయవాడ జాతీయ రహదారిపై ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేశారు. అదనపు పోలీస్ సిబ్బందితో పాటు పర్యవేక్షణ నిమిత్తం సి సి కెమెరాలు ఏర్పాటుచేశారు.

భక్తుల అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని కఠిన ట్రాఫిక్ ఆంక్షలు



అమలు చేశారు. విజయవాడ వెళ్ళే వాహనాలను నర్కట్‌పల్లి, మిర్యాలగూడ, కోదాడ మార్గం ద్వారా మళ్లించారు, అలాగే విజయవాడ నుండి హైదరాబాదుకు వచ్చే వాహనాలను కోదాడ, మిర్యాలగూడ, నల్గొండ మార్గం ద్వారా మళ్లించారు. భారీ వాహనాలను జాతర ప్రాంగణానికి సమీపంలో నిలిపివేయకుండా చర్యలు తీసుకున్నారు.

ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్సల నిమిత్తం ప్రత్యేక వైద్య బృందాలతో పాటు అత్యవసర వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్లు మరియు శుభ్రత కోసం ప్రత్యేకించి పారిశుద్ధ్య కార్మికులను నియమించారు.

## మహాశివరాత్రికి ఆలయాలలో ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ నీలగిరి వార్త.

సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండ లోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంతో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల సంబంధించిన పోస్టర్లను కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గం ఆదర్శనీయమం

### పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం, సంఘ సంస్కర్త శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సేవాలల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు. అంతకు ముందు లంబాడి నృత్యం, ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా సంత్ సేవాలాల్ మహారాజ్ నిలిచారని తెలిపారు.జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు.

గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టు బడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

## తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి

**ఎఫ్. డి .ఓ సుజాత కు వినతి**

**గిరిజనులకు, పేదలకు తునికాకు సేకరణ వేసవి పంట**

**తునికాకు పనులు ప్రారంభించకుంటే ఏజెన్సీని దిగ్బంధిస్తాం**

**మచ్చ వెంకటేశ్వర్లు, కారం పుల్లయ్యల హెచ్చరిక**




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తునికాకు టెండర్ల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని, తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఎఫ్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎఫ్డిఓ సుజాతకు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్యలు మాట్లాడుతూ ఏజెన్సీలోని గిరిజనులు, ఇతర పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా వేసవి పంటగా ఉపాధి కల్పిస్తోందని అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికే తునికాకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగ్ పనులు ప్రారంభించాల్సి ఉండగా నేటికీ టెండర్లు కూడా పిలవకపోవడం దారుణమని అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తోపాటు రాష్ట్రస్థాయిలో అధికారులకు అనేకమార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ప్రభుత్వం తునికాకు ప్రక్రియను ప్రారంభించడంలో మీన మీసాలు లెక్క పెడుతోందని విమర్శించారు. తినికాకు టెండర్ల ప్రక్రియను ప్రారంభించి తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే ప్రారంభించక పోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏజెన్సీ వ్యాప్తంగా దిగ్బంధనం కార్యక్రమాన్ని చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాక శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, మర్మం చంద్రయ్య, గిరిన సంఘం బాధ్యులు రామ్మూర్తి, ఆదయ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పులో కేసీఆర్ భారీ కటౌట్‌కు పాలాభిషేకం

### ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచినా కెసిఆర్ భారీ కటౌట్ కు పాలాభిషేకం. పోచమ్మమైదాన్ సెంటర్‌లో భారీ కటౌట్‌కు పాలభిషేకం, పులాభిషేకం, భారీ బాణాసంచా నడుమ డీజే సౌండ్స్‌తో కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి కేసీఆర్‌కి శుభాకాంక్షలు తెలిపిన నన్నపునేని నరేందర్.72 వ జన్మదిన సందర్భంగా 72 కిలోల భారీ కేక్ కట్టింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నన్నపునేని నరేందర్.కార్యకర్తలతో నిండి గులాబీ మయమైన పోచమ్మ మైదాన్ జంక్షన్. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా ఈ రోజు వరంగల్ తూర్పు పోచమ్మమైదాన్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో కేసీఆర్ భారీ కటౌట్ ఏర్పాటు చేసి ఆ కటౌట్ కు భారీ ఎత్తున పాలాభిషేకం, పులాభిషేకం నిర్వహించి ప్రత్యేక అభిమానాన్ని చాటుకున్నాడు. అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ కేక్‌ను ఏర్పాటు చేసి కార్యకర్తల నడుమునా వారితో కలిసి కేక్ కట్టింగ్ చేసి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలు అందరూ కలిసి కేసీఆర్ పాటలతో పోచమ్మమైదాన్ జంక్షన్‌లో పండుగా వాతావరణంలో ఈ వేడుకలను నిర్వహించుకున్నారు.అనంతరం మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ పిలుపు మేరకు వృక్షర్చనా లో భాగంగా వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి సీకేఎం కళాశాల మైదానంలో మొక్కను నాటి కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు ఈ రోజు మా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి ఒక పండుగ రోజు ఒక బీసీ బిడ్డను అయినా నన్ను కేసీఆర్ పేదింటి బిడ్డకూ మేయర్, ఎమ్మెల్యే ను చేసి నన్ను ఈ రోజు ఈ స్థాయిలో ఉంచిన కేసీఆర్ కి నా జీవితం మొత్తం రుణపడి ఉంటాను. ఈ రోజు ప్రజలందరూ ఒక్కటే కోరుకుంటున్నారు మళ్ళీ కేసీఆర్ సారే రావాలి మా జీవితాల్లో వెలుగులు నింపాలి అని ప్రతి వ్యక్తి కోరుకుంటున్నారు,రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అప్పుడు ఈ జన్మదిన వేడుకలు మరింత ఘనంగా నిర్వహించుకుంటాం అని నరేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 34 వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా 3 మొక్కలు నాటిన ఎంపీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర రావు తెలంగాణ ప్రాంతానికి అన్ని రంగాలలో జరుగుతున్న అన్యాయాలను చూసి తట్టుకోలేక మహోద్యమాన్ని నిర్మించి 70ఏళ్ల ప్రజల కలను నిజం చేశారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు. సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు. గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని, సస్యశ్యామలం గావించారని,30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం,మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈవిధంగా కేసీఆర్ ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండూ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్","హ్యాపీ బర్త్ డే కేసీఆర్ హ్యాపీ బర్త్ డే హ్యాపీ బర్త్ డే","లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ గారు లాంగ్ లివ్ ","జై కేసీఆర్ జైజై కేసీఆర్"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్,బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓయో లాడ్జికి అనుమతి ఇవ్వొద్దు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పట్టణం లోని రంగషాయిపేట లోని జనావాసాల్లో ఓయో లాడ్జి కి ప్రభుత్వం అనుమతి ఇవ్వొద్దని గణేష్నగర్ అభివృద్ధి సంస్థ సోమవారం వరంగల్ కలెక్టరేట్ గ్రీవెన్స్ సెల్, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ కు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు, కార్యదర్శి గోవిందం దామోదర్, మడూరి సోమన్న గౌడ్ మాట్లాడుతూ గవిచర్ల జంక్షన్ లోని జానవాసాలా మధ్య ఓయో లాడ్జికి ఇస్తే ప్రజలు ఇబ్బందుల పలావుతారన్నారు. అనుమతి లేకుండా ఉంటే తగు చర్యలు తీసుకోవాలని దామోదర్, సోమన్న గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరికిపండ్ల రాజేశ్వర్ రావు, ఉమ్మాగాని గణేష్, వీరన్న, కొమురల్లి తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ట్రేడ్ యూనియన్ ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాశీబుగ్గ %ం ం% ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆజం జాహీ మిల్లు కార్మికులు స్థలం మరియు కార్మిక భవనం కూల్చివేసిన సంఘటనపై రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానాలు. ఈరోజు ఆల్ ట్రేడ్ యూనియన్, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, పౌర హక్కుల సంఘాలు , మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆజంజాహి మిల్లు కార్మికుల న్యాయమైన సమస్యను మరియు ఆజంజాహి మిల్లు కార్మిక యూనియన్ భవనం కూల్చిన అంశాలపై %ం ం% ఫంక్షన్ హాల్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి %×ఖీఖ% జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు నలగంటి రత్నమాల అధ్యక్షత వహించగా కార్మిక సంఘాల పక్షాన గన్నారపు రమేష్ ఏఐటీయూసీ నాయకులు, ముక్కెర రామస్వామి సిఐటియు నాయకులు, సాగర్, నర్రా ప్రతాప్ %వీజూ× (ఖ%)నాయకులు, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు అక్కేనపల్లి యాదగిరి ,%×ఖీఖ% నాయకులు నున్న అప్పారావు, పౌర హక్కుల నాయకులు కొంపెల్లి ప్రవీణ్, టీపీఎఫ్ నాయకులు జనగం కుమారస్వామి, ఎస్ఎఫ్ఐ నాయకుడు చుక్క శ్రీను, %ూణూఖ%నాయకులు నరసింహారావు, పి వై ఎల్ నాయకులు హరిబాబు, ఆజంజాహి మిల్లు కార్మికుల సంఘం అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్, కాశీబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణత%శీ% కృష్ణ, చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మణ్ ,ఆర్ఎస్పీ నాయకులు వల్లందాస్ కుమార్ ,మిల్లు కార్మికుడు రమేష్. పై నాయకులు కార్మికులు పాల్గొని చర్చించారు .తీర్మానాలు ఆమోదించారు. ఓం నమశ్శివాయ కార్మిక యూనియన్ హోమ పక్షాలపై హైకోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలి ఆర్టి స్థలం రిజిస్ట్రేషన్ రద్దు చేసుకోవాలి. కార్మికుల పరం చేయాలని తీర్మానం చేశారు. 318 మంది కార్మికులకు ప్రభుత్వం ప్రత్యేక జీవో అమలు చేసి మిల్లు స్థలంలోనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. ఇవికానియెడలఅన్ని పార్టీలతోపెద్దఎత్తునసదస్సునిర్వహించాలనితీర్మానాలు చేశారు.

## ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపండి

**సి డి ఏం ఏ డా.టి కే శ్రీదేవి.**

**కేంద్ర ప్రభుత్వ "పిఎం ఈ-బస్ సేవా పథకం" పై వీడియో కాన్ఫరెన్స్.**

**వరంగల్ నుండి పాల్గొన్న కమిషనర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణకు ప్రతిపాదనలు పంపాలని కమిషనర్ డైరెక్టరేట్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి డి ఏం ఏ) డా.టి కే శ్రీదేవి అన్నారు.

సోమవారం హైదరాబాద్ సి డి ఏం ఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపు, నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్ ద్వారా మాట్లాడారు. జిడబ్ల్యూ ఎంసీ నుండి బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి డి ఏం ఏ మాట్లాడుతూ భారత ప్రభుత్వం పిఎం ఈ-బస్ సేవా పథకం లో భాగం గా హైదరాబాద్ తర్వాత రెండవ పెద్ద నగర మైన వరంగల్ కు జనాభా ప్రాతిపాదికన 100 ఎలక్ట్రిక్ బస్సులను నిర్వహణ కోసం బల్దియా కు అందజేయనున్నదని, జీడబ్ల్యూ ఏం సి తో పాటు ఆర్ టీ సి, ఎన్ పి డి సి ఎల్, హన్మకొండ వరంగల్ జిల్లా లకు చెందిన రవాణా శాఖ అధికారులు సమన్వయం తో ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని, ఇందుకోసం సూచించిన విభాగాలు సమన్వయం చేసుకుంటూ సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సి డి ఏం ఏ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బాలు నాయక్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్, బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, వరంగల్ ఆర్టీవో శోభన్ బాబు, హనుమకొండ ఆర్టీఓ వేణుగోపాల్, బల్దియా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, బల్దియా ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్కూలు విద్యార్థిని విద్యార్థులకు నేత్ర వైద్యులతో కంటి పరీక్షలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించడం జరిగినది అని తెలిపినారు అందులోనుండి 1074 మంది కంటి దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి నేటి నుండి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్‌లో స్టేట్‌కి పంపించడం జరుగుతున్నదని తెలిపినారు నేడు 43 మందికి రీజనల్ హాస్పిటల్ వరంగల్, 32 మంది జనరల్ హాస్పిటల్ నర్సంపేట, 20 మందికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పరీక్షలు చేయడం జరిగినది అని తెలిపినారు ఈ కార్యక్రమము నేటి నుండి మార్చ్ మూడవ తారీకు వరకు పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబ శివ రావు తెలిపినారు జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బిఎస్‌కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థుల కు పైన పేర్కొన్న సెంటర్లలో కార్యక్రమమును నిర్వహిస్తున్నారని తెలిపారు.

## జైళ్ల డీజీపీ డా. సౌమ్య మిశ్రాను మర్యాదపూర్వకరంగా కలిసిన సిపి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అధికార కార్యక్రమాల కోసం సోమవారం హనుమకొండ పోలీస్ గెస్ట్ హౌస్ కు చేరుకున్న రాష్ట్ర జైల డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. డిజిపి ని కలిసిన వారిలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ఏఎస్పి మనన్ భట్ ఎసిపిలు ఉన్నారు.